

"దేశభాషలందు తెలుఁగు లెస్స."

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక

పరాభవ - మాఘ ఫాల్గుణములు

సంపుటము 55 సంచిక 6

★

సంపాదకుఁడు

కవిమూర్ధన్య: కాకరపర్తి కృష్ణశాస్త్రి.

ఆంధ్ర సాహిత్య పరిషత్ప్రచురణములు

అకారాద్యముద్రిత గ్రంథసూచిక	0-50
అమరుకము-జయంతి రామయ్యపంతులుగారు	1-25
అజవ దేశమునందలి ఆంధ్రవాఙ్మయము-	
ఆ. ఉమాకాంతముగారు	0-25
ఆర్యభాషావిభాగము	0-50
ఆంధ్రసాహిత్య పరిషద్వృత్తాంతము	0-50
ఈశానసంహిత	0-50
ఉత్తరరామచరిత్రము-జ. రా. పంతులు	2-50
ఉన్మాదసహస్రము (వెఱ్ఱివేయివిధములు)	
కొత్తపల్లి సూర్యారావు	0-75
కవిజనోజ్జీవని - సమస్యలు - శ్రీ కోటి రఘునాథతొండమాన్	0-50
కవిజనాశ్రయము	2-00
కాళిందీకన్యాపరిణయము-అహోబలపతి (ప్రథమ భాగము)	1-50
డిటో (ద్వితీయ భాగము)	0-75
చంపూరామాయణము (ఆంధ్రము) జ. రా. పంతులు	1-50
చాటుధారాచమత్కారసారః- (సంస్కృతము)	0-75
జ్ఞానప్రసూనాంబికాశతకము	0-25
జ్యోతిశ్శాస్త్రసారము-కపిస్థలం కృష్ణమాచార్యులుగారు	0-50
నమస్కారములు-కొత్తపల్లి సూర్యారావు	0-25
పరిషత్పుస్తకభాండాగారము 2వ భాగము	1-00
,, 3వ భాగము	1-00
ప్రాకృతభాషోత్పత్తి-	
శ్రీమాన్ మే. వెం. రమణాచార్యులుగారు	0-75
ప్రాస్తావిక పద్యావళి	0-75
బాలభారతము (అగస్త్యకృతమునకుఁ దెలుగు)	2-50



"దేశభాషలందు దెలుఁగు లెస్స."

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక

పరాభవ - మాఘ ఫాల్గుణములు

సంపుటము 55 సంచిక 6

★

సంపాదకుఁడు

కవిమూర్ధన్య: కాకరపర్తి కృష్ణశాస్త్రి.

ఆంధ్రసాహిత్యపరిషత్తు

ప్రతిష్ఠాపకులు:

ఆంధ్రభోజ, మహారాజ,

శ్రీ శ్రీ శ్రీ రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు బహద్దరువారు సి. బి. ఇ., డి. లిట్, పిఠాపురము మహారాజావారు.

శ్రీ శ్రీ శ్రీ వేంకటగిరి మహారాజావారు.

శ్రీ శ్రీ శ్రీ బొబ్బిలి మహారాజావారు.

వ్యవస్థాపకులు:

శ్రీ జయంతి రామయ్యగారు

ఉద్ధారకులు:

శ్రీ రాజా వేంకటాద్రి అప్పారావు బహద్దరువారు, జమీందారు, ఉయ్యూరు.

ఆంధ్రసాహిత్య పరిషత్తు — కాకినాడ

అధ్యక్షులు

"విమర్శకాగ్రేసర" 'ఇతిహాసికసమ్రాట్'
శ్రీ బండారు తమ్మయ్యగారు.

ప్రధానకార్యదర్శి, కోశాధికారి
"అభినవభోజ"
శ్రీ దంటు భాస్కరరావుగారు

సహాయకార్యదర్శి :—
"కవిశిరోమణి", "ఉభయభాషాప్రవీణ" A
శ్రీ దువ్వూరి సూర్యనారాయణశాస్త్రిగారు

కార్యనిర్వాహక సభ్యులు :—

1. శ్రీ కోశా శివనాథశాస్త్రిగారు
2. "బాలవ్యాస" శ్రీ వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు
3. "భాషాప్రవీణ" "వ్యాకరణ విద్యాప్రవీణ"
   శ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రిగారు
4. "కవిమూర్ధన్య" "ప్రాభవకవిచంద్ర"
   శ్రీ కాకరపర్తి కృష్ణశాస్త్రిగారు
5. శ్రీ కుందూరి ఈశ్వరదత్తుగారు (బి. ఏ)
6. శ్రీ జయంతి బుచ్చిరామశర్మగారు
7. శ్రీ చిరువోలు కోటేశ్వరరావుగారు
8. శ్రీ దామెర రాజగోపాలరావుగారు, బి. ఏ.
9. శ్రీ వేదుల రామచంద్రకీర్తిగారు, (ఎమ్. ఏ. ఆనర్సు)
10. "సాహిత్యవిద్యాప్రవీణ" "ఉభయభాషాప్రవీణ"
    శ్రీ ఓలేటి సుబ్బరాయశాస్త్రిగారు
11. శ్రీ కావలి శ్రీరామమూర్తిగారు, (బి. ఏ. బి. ఎల్.)

విషయసూచిక

పరాభవ ‥ మాఘఫాల్గుణములు

సంపుటము ౫౫ సంచిక ౬

1. పీష్వా బాజీరావు :-
   శ్రీ మోచెర్ల రామకృష్ణకవి (న్యాయవాది) 1
2. వేమనవిషయ మేమి ?
   శ్రీ కేసుమళ్ళ కామేశ్వరరావు (B. A. Bed) 5
3. చీనాదురాక్రమణము
   శ్రీ దామెర రాజగోపాలరావు (B. A) 23
4. ఆంధ్రశిల్ప కళామతల్లి-అమరావతి
   అచటిఖననపరిశోధనలు
   శ్రీ ఇంగువ కార్తికేయ శర్మ (బి.ఏ) 30
5. కవిమూర్ధన్యుని వాణి
   శ్రీ శిష్టా బాలకోటీశ్వర రావు
   (సరసకవితావతంస) 32
6. ఆంధ్రీకరణ సమస్యాపూరణములు
   వివిధకవివరులు 39
7. శ్లోకము—సమస్య
   సంపాదకుడు 44
8. సాహిత్యచింతామణి
   శ్రీ చావలి రామసుధి 14
9. సంపాదకీయము
   శ్రీ కాకరపర్తి కృష్ణశాస్త్రి
   (ప్రౌఢకవిచంద్ర) 4

పీష్వా బాజీరావు.

శ్రీ మోచర్ల రామకృష్ణకవి

గతసంచిక తరువాయి

అతని కప్పటికే ఘూర్జరాధిపత్య
మమరె మాళవరాష్ట్రనాయకత దనరె
ముందె బందేలఖండంబునందు పాలు
పంచుకొనె నాతఁడు తురుష్కబలము నొంచి. 61

ఇంకఁ దనవంక ఢిల్లీమహీశ్వరుండు దృష్టి ప్రసరింపఁజేయుట కెద్ది తాను
జేయవలయునొ దాని బాజీమనీషి సలుపసమకట్టి-సాగించె జైత్రయాత్ర.

జయపురపరిపాలకుఁడగు జయసింహునితోడి మైత్రి సంపాదించెన్
నయవిదుఁడగు బాజీ; యీక్రియ ఢిల్లీ చక్రవర్తికి న్వెఱగొలిపెన్.

అరరే! జయసింహుం డను కరువలి తోడయ్యె నిపుడు గడుసరి బాజీ
యెరవలి కని ఢిల్లీశ్వరుఁ డురుసంత్రాసంబు నొంది యుఱ్ఱట్లూగెన్. 64

సామోపాయము నిష్ప్రయోజనము పీష్వాపట్ల భేదక్రియా
సామగ్రుల్ పనిసేయ వాతనియెడన్ జర్చించి చూడంగ సం
గ్రామోపాయముచేఁ బరాజయము భోగ్యం బౌట తథ్యంబు బా
జీమంత్రి న్వశవర్తిఁ జేసికొన యోజింపందగున్ మార్గమున్. 65

అని ఢిల్లీజనపాలమౌళి యనివార్యస్థైర్య నక్షీణవీ
ర్యుని బాజీని వశీకరించుకొన దానోపాయమే మంచి సా
ధన మంచు న్మది నెంచి వానిఁ దన యాప్తశ్రేణికిం జేర్చి, పే
ర్చినపూన్కిన్ 'సరిదేశపాండ్య' నొసరించెన్ దక్షిణక్షోణికిన్.

వచ్చె బాజీకి సరిదేశపాండ్యపదవి
దాన మొగలాయివారి యాదాయమందు
వంద కైదేసిరూప్యంబు లొందెఁ దాను
నిండె భాండారము యంశంబు నెఱసె దెసల. 67

ఆకాలంబున విఱ్ఱవీఁగుచు నయోధ్యామండలం బేలు జ
ల్ఫికుం డొక్కతురుష్కుఁ డుద్ధతుఁడు దంభంబూని ఢిల్లీశుతో
వాకొన్నాఁడట తా మరాటుల నసిన్ భంజింపఁ దద్వాహినుల్
చీకాకయ్యెనటంచు నింక భయమే లే దంచు వాదించుచున్. 68

విని నీవాయుపురజ్జువులను బాజీరావు దండులను బంపి మొగల్
మొనలను గనుమొఱఁగి చలమ్మున డిల్లీచుట్టుపట్లు బూదిరొనర్చెన్.
ఎల్లవిధంబుల డిల్లీవల్లభుకడఁ బగ్గెలాడి వచ్చినదౌర యా
పల్లాయనంబువాఁడు సముల్లాసము గోలుపోయి ముచ్చుముడింగెన్. 70

అడరి ముక్కంటికొసటిచిచ్చైనఁగాని,
కడిదిమగఁటిమిఁ బిడికిలించెడిమరాటు
లుక్కుతునియలు డిల్లీపురోపకంఠ
మల్లకల్లోల మొనరించి యురిగినారు. 71

గడగడ వడంకె మొగలాయి పుడమిఱేఁడు, దద్దఱిల్లిరి తద్రాజధానిప్రజలు
తురకకూటువమూఁకఁ దుత్తుమురు చేసి సాగిపోయె మహారాష్ట్రసైన్యమెల్ల

దక్కె బాజీప్రతిష యీఁదాడియందు,
నేల నఱచేతికిం దేరఁ జాలునట్టి
దండిమగఁ డితఁ డని కీర్తినిండె భరత
ఖండమున వానివైరులగుండె లదరె. 73

'గట్టిసచివుఁడు లేమియే కారణమ్ము
మొగలుసామ్రాజ్యమున కిట్టియుగడు గలుగు
టకు మరాటులకతమున వికలితారి
నొకని మహనీయు నాయమాత్యుగ నొనర్తు.' 74

అంచు ఢిల్లీప్రభుండు యోజించి తనకుఁ బ్రెగ్గడను జేసి రావించెఁ బెద్దపేరు
గాంచినట్టి 'అసఫ్ జా'ను—కాలనేమియుంతవాఁడాతఁడహితధ్వంకరుండు

అతఁడు పెక్కుయుద్ధములయందు జయమ్మును గొన్నజెట్టి ని
ర్భీతిఁ జరించి దండ్లు నడపించెడిదిట్ట యుదగ్రసాహసా
న్వితుఁడు నైపుణమ్ము వుగణింప నిలాతల మేలఁజాలు ధీ
నీతి విశారదుం డురవణించెను నాటిమొగల్ప్రధానినై. 76

తనరఁగ 'నైజాముల్‌ము' ల్కనుబిరుదు వహింపఁగలిగి యగ్గలికన్ ద
క్కనమునకు రాయఁ డన దక్కినట్టిసమగ్రుఁ డుత్సుకుం డాతండే. 77

ఆయన పీష్వా బాజీరాయని సదమదము సేయ రాయిడి వెట్టన్
నైయాత్యముతో నడపెన్ బ్రాయేణం బోని బిరుదుపోఁజులబారున్.

తురకదుముదాగ్ల జాడ ముందుగ గ్రహించి
మూఁగి బాజీమొనలుచుట్టుముట్టి కూల్చె
ముచ్చుతో డొల్లగమిని గార్చిచ్చు గలిసి
చెదరిపోనీక రూపఱఁజేసినట్లు. 79

నెరవులావు నెఱయ వెలిఁగ బాజీరావు
సేన విరిసిపోయి దీనదశను
బొరసె మొగలుపౌజు 'భోపాలు'సమర మా
మోజఁ గడుప్రసిద్ధయుద్ధ మయ్యె. 80

అలబాజీ కేబదిలక్షలరూప్యము లిచ్చి సంధి గావించుకొనెన్
బలియుండయ్యుఅసఫ్‌జాహొలికలనునఁదూలియోడిపోయినకతనన్.

నీదశాని మాదికాదు మాళవరాష్ట్రి మనుచు దానపత్రమును లిఖించి
మొహారు పొందుపఱచి మొగలాయిదర్బారువారు బాజికడకుఁబంపినారు

మించినసుప్రతిష్ఠ గల మేటిమరాటుల కిట్టు లాదలల్
వంచనివారు లేరయిరి బాజి యిలన్ మనసింతకాలమున్ :
గ్రించుతనమ్ముతో బుడుతకీచుగవర్నరు వానితో విరో
ధించి పరాభవింపఁబడి తెట్టగిలంబడి కోల్పడెన్ సిరుల్. 83

మూఁడు కరవాకపురములు పోర్చుగీసువారు
బాజీమహామంత్రివశము జేసి
యైదు పదిసేయవలసె రత్నాకరుండు
వసుమతికిఁ దోడువచ్చెఁ బీష్వాను గొల్వ 84

మంజుఘోషమాట మఱచితి బాలకమిత్రులార! నను క్షమింపరయ్య
జనన మొందె నొక్కతనయుఁ డాసతికి,బీష్వాకువానియందు బ్రీతి మెండు

బాజిరావుధర్మపత్ని కాశీబాయి కరయ నలువు రుండి రాత్మభవులు
వారిజాతిగౌరవము మంజుఘోషసూనునికి రామి వెతఁగివనరెనతఁడు

కలిగె వైమనస్యములు నిజానుజునితోఁ
గ్రందుకొనియె హృదయమం దశాంతి
స్వీయజనులకుట్రచేత బాజీరావు
నెలవు జొచ్చుకొనియె నెగులుచిచ్చు. 87

చిత్తంబం దిటు హత్తుకొన్నవగ బాజీరావు పో జోవుకో
నెత్తెన్ నాజరుజంగుపై, గెలుపుచేయిం జాపి జాగీరులు
ద్వృత్తిన్ గైకొనెఁ గాని తీర్చఁగలవే యాజోగిజాగీర్లు దద్
హృత్తాపంబును? దాని కౌషధము ధాత్రిన్ జ్ఞాన మొక్కండె కా!

తమ యథార్థస్వరూపబోధంబు లేక
బహువిధములైన పుణ్యపాపము లొనర్చి
సుఖము దుఃఖము ననుభవించుటకు భవము
లందుచుందురు జీవు లీయవనియందు. 89

నదియందుం బడినట్టికీటములు తూర్ణంబైనవాఃపూరవున్
ముదియూరంబున జొచ్చునొక్కసుడియందున్ దానిలోనుండియు
న్మదిలోద్వేగముతోడఁ గ్రొత్తసుడిగుండానన్ బడున్ వీనిరెమొ
ప్పిదముల్ గాదె నరుల్ జనించి మృతులై వే పుట్టుటల్ గిట్టుటల్.

జ్ఞానమే ధరిత్రి నరులకు నిర్వృతి సంతరించు పరమసాధనంబు
అదిలభింపదీశ్వరానుగ్రహము లేక వెలయు నెన్ని జన్మములకో కాని.
మొనసి మానసిక క్లేశములకు దోడువచ్చె శారీరకవ్యథాభరముగూడ
పోయిఁ గోల్పోవె బాజీమహాశయుండు తారసిల్లినసన్నిపాతజ్వరమున.

గ్రహము లతనికిఁ బ్రతికూలగతుల నూని
నడచుచుండిన కతమున బెడద మయ్యె
గదము- వెజ్జులపూనికల్ ప్రిదిలిపోయె,
వ్యర్థమయ్యెఁ దదీయ వైద్యంబు లెల్ల. 93

ఆయన నలుబదిరెండవహాయన మది తనువుఁ దొరఁగి యాతఁడు దివికిం
జోయె నిల నుండనొల్లక ప్రేయసియగు మంజుఘోష వెన్నంటిచనెన్
సహగమన మాచరించెన్ మహిళామణి మంజుఘోష నాథునితోడన్
దుహినద్యుతితో వెన్నల మిహిరునితోఁ జాయ యనుగమించెడి జాడన్.

వేమన విషయ మేమి

శ్రీ ఏకుమళ్ళ కామేశ్వరరావు

(గత సంచిక తరువాయి.)

ఆ. వె. నిక్కమైన మంచినీల మొక్కటి చాలు
తళుకుబెళుకురాళ్ళు తట్టెడేల?
చదువ పద్య మరయ చాలదా యొక్కటి!

గ్రంథాది పద్యము

కొన్ని తాటాకు ప్రతులలో వేమనశతకములోని మొదటి పద్యముగా నీ క్రిందిపద్యము కనబడుచున్నది.[4]

క. శివకవులకు, నవకవులకు, శివభక్తికి, తత్త్వమునకుఁ, జింతామణికిన్
శివలోకప్రమథులకును, శివునకు, గురువునకు శరణు సేయర వేమా!

4. వంగూరి సుబ్బారావు గారి వేమన, పుట. 95.

వేమన యాటవెలదులలో తనశతకమును కూర్చుచు, దాని ముఖమున కందమునుఁ దగిలించునా! కాబట్టి యిది వేమనవ్రాసిన శతకములోనిది కాదని నిరాక్షేపణగా జెప్పుకొనవచ్చును. దాని నెవడో వేమయ్య తాను కూర్చిన కందపద్యశతకములోని మొదటి పద్యముగా వ్రాసికొన్నాడు. వేమనపేరిట నొకటికాదు, రెండుకా దేడువందల కందపద్యము లున్నవి. అవన్నియు వేమయ్యలు సృష్టించినవే!

కాని పై పద్యములోని శివకవులు, నవకవులు నను పదబంధము లను గురించి కొంత చర్చింపవచ్చును. దీనిలోని శివకవు లనుపదము నకు నర్థము తెలిసినదే. కాని నవకవు లను సమాసమునకుమాత్ర మర్థమేమి? దీనికి క్రొత్తకవులు, తొమ్మండుగురు కవు లనునర్థములను లాగుచున్నారు కొందఱు. తెలుగులోఁ దొమ్మండుగురుకవు లని యేకవి గుంపునకు పేరు లేదు. కాబట్టి యాయర్థము సరిపడదు. ఇంక నూతనకవు లను నర్థముకూడ పొసగదు. అయితే దానియర్థ మేమై యుండును?

తెలుగులో నాదికాలమునుండి వచ్చుచున్నవారు శివకవులు; తరువాత చాలకాలమునకు బౌద్ధకవులును, జైనకవులును. అట్టి స్థితిలో శంకరభగవత్పాదులవారు (క్రీ॥ శ॥ 788-820) అవతరించి, ముఖ్యముగా హిందూమతములోని భిన్నమతసంప్రదాయములను, బౌద్ధజైనాదులను ధ్వంసముచేసి, యద్వైతమతమును స్థాపించిరి. కాబట్టి కవులలో వెనుకటి గుంపులకు తోడుగ నద్వైతకవులగుంపు చేరినది. వీరిది గాని, శైవకవులది గాని, హిందూమతమే కదా! శివకవులు శివకవులే కాగా, క్రొత్తగ బయలుదేరిన యద్వైతకవులు నవకవు లని పిలువబడెడివా రని చెప్పవచ్చును. ఇట్టియూహ క్రిందిపద్యము బలపఱచుచున్నది. 1950 ప్రాంతపువాఁడైన తురగారాజకవి,

అయ్యంకి బాలసరస్వతి యను జంటకవులు నాగరఖండ మను తమ తెలుగు ప్రబంధములో కవుల నిట్లు స్తుతించినారు.—

సీ. ప్రాచేతసు, పరాశరతనూజు గాళిదా
 సు, మయూరు, భవభూతిఁ, జోరు, దండి,
బాణు, ధనంజయు, భారవి, జయదేవు,
 భాసుని, శ్రీహర్షు, ప్రవరసేను,
మల్హణు, బిల్హణు, మాఘు, మురారిని,
 క్షేమేంద్రు, వటమూలు, సోమనాథు,
శివతత్త్వ, శివదేవుఁ, జన్నయు, భవదూరు,
 శరభాంకు, రాజశేఖరుని, వేము,

తే. గీ. నన్నపను, దిక్కమఖి, ప్రబంధపరమేశు,
 సాధునాథర్వణాచార్యుఁ, జంద్రిమౌళి,
 భాస్కరుని, నల్ల శ్రీనాథభట్టు, భీము,
 సోము, నమరేంద్రు దలతు నుత్సుకత నాత్మ.

ఆకవులలో వరుసగా మూడుగుంపులవా రున్నారు. సంస్కృత శివకవులు, తెలుగు శివకవులు (వీరశైవకవులతోఁ గూడ), నితరులు. ఈ యితరులే నవకవులు. వీరు నన్నయభట్టు (అధ్వరణుని విషయమ ట్లుండనిండు) మొదలైనవా రిక్కడ స్తుతింపబడిరి. వీరిని నవకవు లని వీరశైవకవులు చెప్పుచుండిరి. వెనుక నుదహరించిన కందపద్య చరణమునకు 'శివకవు లగు నవకవులకు' ననుపాఠాంతరముకూడ గలదు. కాని యిటీవలికవు లెవరును నన్నయభట్టాద్యద్వైతకవులను స్తుతింపకపోలేదు. కాబట్టి పాఠాంతరము సరియైనది కాదు.

అయితే నవకవు లను సమాసమునకు నన్నిచోటుల నదియె యర్థము పొసగదు. పింగళి ఎల్లన్న (1590–1620) తోభ్యచరిత్రలో.

సీ. భక్తిమై రేణుకప్రమథోత్తము నుతించి,
మాయదేవాహ్వయుమహిమ పొగడి,
చెలగి యథావాక్యముల సన్నమయగారి
భజియించి మ్రొక్కిడి, పాలకురికి
సోమన్నగారి బ్రస్తుతిచేసి ప్రియమంది,
శివదేవముఖ నవకవుల నెంచి,
గణపతిదేవునిఘనత సన్నుతిచేసి,
వేమన గీర్తించి విమలమతిని,
తే. గీ. వ్యాస, వాల్మీకి, కాళిదాసాదిఘనుల,
నన్నపార్యుని, దిక్కనయజ్వ, నెఱ్ఱ
ప్రెగడ, ధూర్జటిం, బోతన. భీమకవిని,
చెలగి శ్రీనాథముఖకవిశ్రేణిం దలచి.

యని తెలియజేసెను. శివదేవయ్య కాకతీయరాజుల కాలమువాడు. ఆనాడు నవకవు లనిప్రసిద్ధిచెందినగుంపు చరిత్రలో కనబడదు. కాబట్టి శివదేవు డని తరువాతకవులని యర్థమును జెప్పుకొని తృప్తిపడ వలసివచ్చుచున్నది.

ఫ ల శ్రు తి

వెనుకటిగ్రంథములలో గ్రంథాంతమందు ఫలశ్రుతి చెప్పుట యాచారము. పుస్తకమున కొక ఫలశ్రుతి పద్యము చాలును. పది యక్కరలేదు. అందులోను నేవిషయమునైనను బహుళ్లప్తముగా జెప్పెడివేమన పది ఫలశ్రుతిపద్యాలను వ్రాయడు. అట్టి సందర్భములో వేమన వ్రాసిన ఫలశ్రుతిపద్యము లనిచెప్పబడుచు, సుమారు పదిపద్యములు చేలామణిలో నున్నవి. పైగా వానిలో నాటవెలదులు, తేటగీతులు, కంచాలు, నిత్యాదు'లున్నవి. ఆటవెలది పద్యమునకు తేటగీతి కాని, కందముకాని రూపాంతరము కాదుకదా! అవన్నియు వేమన వ్రాసిన ఫలశ్రుతిపద్యములేనా! కాబట్టి వేమయ్య, లెన్ని ఫలశ్రుతి

పద్యములున్నవో యున్నిగ్రంథములను వేమనపేరు పెట్టి సృష్టించినారని నిస్సందేహముగాఁ జెప్పఁగొనవచ్చును. ఇట్లు వేమన మొదటి నూఱుపద్యములును కాలము గడవను వేలసంఖ్యకుఁ బ్రాకినవి.

వే మ న ప్ర సి ద్ధి

ఎప్పటివాఁడో యయిన వేమనకవిని పదునైదవ శతాబ్దియంతము వరకును బొగడినవారు కనబడరు. పూర్వకాలములో నెవరిమతము తాలూకు కవులను వారు పొగడేవా రని చెప్పవచ్చును. శైవులు శైవకవులను, బౌద్ధులు, జైనులు తమతమ కవులను, నద్వైతు లద్వైతకవులను మెచ్చుకొనువా రని చెప్పవచ్చు. మొదట శైవులు శైవపారమ్యతనుమాత్రమె యంగీకరించెడివారు. పిమ్మట నద్వైతము శైవవైష్ణవముల భేదముల నంతరింపజేసినది. కాని రామానుజాచార్యులు బయలుదేరి యద్వైతములోని యైకమత్యమును సడలగొట్టి వైష్ణవపారమ్యమునుగురించి చెప్పుచు, వీరవైష్ణవమును బ్రచారము చేసెను. అది వీరశైవస్థాపన కవకాశ మిచ్చినది. కాబట్టి బసవేశ్వరుడు వీరశైవమును బోధించెను. అట్లు శైవము రెండువర్గములైనది; శైవకవులతోఁబాటు వీరశైవకవులుకూడ తయారైనారు.

అద్వైతమతస్థాపనతో కవులకు సంస్కృతరచనతో నెక్కువ సంబంధమేర్పడినది. పురాణేతిహాసముల నాంధ్రీకరించుట ప్రబంధరచన ముఖ్యము లైనవి. దేశిరచన ద్విపద యుదాహరణము యక్షగాన శతకాదుల నిర్మాణమును వారు ఘనకార్యముగా నంగీకరించలేదు. ఈ రచనలు బసవేశ్వరునితర్వాత వీరశైవకవుల పాల బడినవి అటువంటి స్థితిలో ముందే దేశీయలక్షణమును గ్రహించి శతకమును రచించిన వేమనకవి గొడవ లెవరికి కావలెను! పైన జెప్పినబిగువు లన్నియు పదునైదవ శతాబ్దాంతానికి సడలినవి మతసంప్రదాయభేదములనుండి కవిత్వమును వేరుచేసి మెచ్చుకొను నుత్తమస్థితి యేర్పడినది. కావ్యరచనలో నుత్తమ క్షుద్రభేదములు తగ్గిపోయినవి. పైగా ప్రజలలో వేమన

పద్యములకు జనత విస్తార మైనది. అట్టికారణములవలన వేమనను కవి స్తుతులలో పేర్కొనినారు.

స్వస్థల మేది?

వేమనస్వస్థలమేది యనువిషయమువిూద విమర్శకులు చాల చర్చ చేసిరి. (1) "వేమనసమాధి కడపజిల్లాలోని కటారుపల్లెలో నున్నది" అనువిషయము సాంప్రదాయకముగా వచ్చుచున్నది. కాబట్టి యతఁడు కడపప్రాంతమువా డనినారు కొందఱు (2) వేమన గుంటూరు జిల్లాలోని కొండవీటికాపురస్థుడు పై గా రెడ్డిరాజుల వంశము లోని వాఁడు అనువారుకూడ నున్నారు. రాయవరపు పూర్ణయాచార్యులు వేమనసూక్తిరత్నావళి యనుతనగ్రంథములోను ఖాసింఆలీషా కొండవీటిచరిత్ర (1924) యను చిన్నపుస్తకములోను అట్లు వాదించిరి. మద్దులపల్లి గురుబ్రహ్మశాస్త్రి కొండవీటి సామ్రాజ్యము (1920) అను తన పుస్తకములో నావాదన కేమియు నాధారములే దని వ్రాసినాడు. చిలుకూరి వీరభద్రరావుగారు ఆంధ్రులచరిత్ర మూడవభాగములోని రెడ్లచరిత్ర (1920) లో వేమన నెత్తుకొనలేదు ఆంధ్రేతిహాసపరిశోధక సంస్థవారి రెడ్డిసంచికలో వేమనకవి ప్రసక్తి లేదు. (3) వేమన చరిత్ర మను చిన్న ద్విపదగ్రంథము (తాటాకుప్రతి) ఉన్నది. ఇది 820 ప్రాంతపురచన యని వంగూరు సుబ్బారావుగారు వేమన యనుతమ పుస్తకములో తెలిపినారు. ఈ ద్విపదగ్రంథములో వేమన మూర్కాపురములో జన్మించి కటారు పల్లెలో సమాధిచెందె నని కలదు. పై మూడు వాదనలను కొంచెముగా పరిశీలించవలసియున్నది.

వేమన కొండవీటినివాసి యనువాదమునకు నీ క్రిందిపద్యము ముఖ్యాధారము.

ఆ.వె. ఊరు కొండవీడు, ఉనికి పశ్చిమవీధి,
మూగచింతపల్లె మొదటియిల్లు
ఎడ్డిరెడ్డికుల మదేమని తెల్పుదు. ॥విశ్వ॥

మొదటివిషయము వేమనది రెడ్డికులముకాదు. దానిని ఇటు పిమ్మట వివరించెదను. కులగోత్రములమీాద నమ్మకము లేనివేమన తనను గుఱించి యట్లు బట్టబయలుగా చెప్పుకొనడు. కాని వేమన మతసంప్రదాయము ననుసరించిన వేమయ్య లెందరోయున్నారు. వారిలో వేమారెడ్డి యొకడు. వీనినిగుఱించి యిటుపిమ్మట కొంచె ముగా చెప్పబడును. ఆపద్య మాతని యాత్మఘోష కావచ్చును.

వేమన కటారుపల్లెలో సమాధిచెందె నని చెప్పుచు నతని మత సంప్రదాయము ననుసరించు వేమయ్య లందు గలరు. వారు వేమన యుత్సవాదులను జరుపుచుందురు. వేమనకవి యాస్థలమందు సిద్ధి బొందుటనుబట్టియె యచ్చట నట్టిసంప్రదాయ మేర్పడినదని నమ్మక ముతోఁ జెప్పవచ్చును. ఆ ప్రాంతపువాఁ డైన చౌడప్పకవి స్థానికాభి మానమును జూపుచు, వేమనను గుఱించి—

క. వానను దడియనివారును, పూనుక వేమన్నచేత పొగడనివారున్
నానాదిక్కుల వెదకినఁ, గానముర నెంతవాని కవిచౌడప్పా!

అని చెప్పినాడు. అతఁడు వేమనవలె నాత్మసంబుద్ధిగా శతకమును కూర్చినాడు. అట్టి యుపపత్తులతో వేమనకవి కదిరి ప్రాంతపువాఁ డని సమర్థింపవచ్చును. అతని కవిత్వపుభాషను పరిశీలించినవారు దానినె సమర్థించుచున్నారు.

కా ల ము

వేమనకాల మెద్ది యనునది పెద్దసమస్య. వేమన్నను కొందఱు కవిస్తుతులలోఁ జేర్చుటనుబట్టి యతని కాలనిర్ణయమునకు నొక దిగువ హ ద్దేర్పడు చున్నది. ఆ మహాకవిని 1520 ప్రాంతపువాఁ డైన ఎడపాటి ఎఱ్ఱయకవి తన మల్హాణచరిత్రి యనుపద్యకావ్యములోని కవి స్తుతిలోఁ జేర్కొనెను. కాబట్టి వేమన 1520కి పూర్వపువాఁ డని నిశ్చయమగుచున్నది.

ఎవఁడో యొకవేమయ్య వ్రాసిన దీక్రిందిపద్యము.

ఆ. వె. పరఁగ రాయనికుల బాచని ధన మెల్ల
భట్లపాలు, కవులపాలు తలప
నొవర హీనకులునిధనము దాయాదుల
పాలు, జారకాంతపాలు వేమ!

దీనిలోఁ జెప్పబడిన ప్రముఖుఁ డైన రాయనిబాచఁడు శ్రీనాథ మహాకవిచేత కాశీఖండప్రబంధములోని యవతారికా పద్యములలో స్తుతింపబడెను. అప్పటికి రాయనిబాచఁడు క్రీ॥శ॥ 1400 ప్రాంతపువాఁడుకదా! ఆకాశరామన్న పేరువలె వేమనపేరు నందఱు నుపయోగించుకొనువారె! బాచనికి సమకాలికుఁ డైన యొకవేమయ్య పై పద్యమునకు వేమన యను సంబోధనను చేర్చుటనుబట్టి, వేమనకవి 1400 కి పూర్వపువాఁ డగుచున్నాఁడు. అట్లయినచో నతఁ డెప్పటివాఁడు?

1160 ప్రాంతపువాఁ డైన మల్లికార్జునపండితుఁడు వ్రాసిన శివతత్త్వసారములో వేమన పద్యములలోని భావములు గలవు. మల్లికార్జునపండితుని భావములను వేమన యనుకరించె నని వంగూరి సుబ్బారావుగారు[5] వ్రాసిరి. పరమోపజ్ఞతతో పద్యములను వ్రాయువాఁడు వేమన యనువిషయమును నట్లుంచెదము. వేమనకవియె యాపండితునికంటె ముం దున్నవాఁ డని నిశ్చయ మగు పక్షములో, నట్టియభిప్రాయములు దారుమారగునుకదా!

ఈపట్టున తెలుగు కవిత్వముయొక్క ప్రాచీనతనుగుఱించి టూకీగా చూడవచ్చును. మనకు దొరికిన తెలుగుపద్యశాసనములు క్రీ. శ. 850నుండి కలవు. దానినిబట్టి తెలుగుకవిత్వ మంతకుపూర్వమె కొన్నిశతాబ్దములనుండి యున్న దని మనము గ్రహించుటలో నే యిబ్బందియు లేదుకదా! అది యట్లుండనిండు.

5. వంగూరి సుబ్బారావుగారి వేమన, పుట 76.

నన్నయ్యభట్టు తన మహాభారతములోని, కవిత్వములో నారు యతులను వాడినాడు. అంతకుపూర్వపువాడైన రేచనకవి తనకవిజనాశ్రయములో నాలుగు యతులనుమాత్రమె పేర్కొన్నాడు. రేచన నన్నయభట్టునకు పూర్వపువాడనుసంగతి స్పష్ట మయినదికదా! రేచన క్రీ.శ. 850 ప్రాంతపువాడని నేను సోపపత్తికముగాఁ దెలియజేసినాను[6].

వేమన వాడినయతులసంఖ్యకూడ నాతనికాలనిర్ణయమునకు నాధార మగును [7] తమగ్రంథములో —"ఇతని (వేమన) పద్యముల నచ్చటచ్చటఁ జేతికివచ్చిన యొకనూఱుపద్యాలు తీసి పరీక్షించితిని. యతులు సాధారణముగా నతిసులభమైనవి. స్వరయతులు, వర్గయతులు యెక్కువ......రెండు మూడు విధములైన యతులను మాత్రమె తఱచు వాడినాడు"అని తెలియజేసినారు. యతులు నాలుగని చెప్పిన రేచన క్రీ. శ. 850 వాఁడుకాగా రెండో మూడో యతులను మాత్రమె యుపయోగించిన వేమన యంతకు పూర్వపువాడని నిర్బాధకముగా నిర్ణయించవచ్చును. కాబట్టి యిప్పటికి గల యాధారములను బట్టి వేమన క్రీ. శ. 800 ప్రాంతపువాఁడని చెప్పఁకొనవచ్చును. అప్పటికి శంకరాచార్యుల వారు, వేమనమహాకవికూడ సమకాలికులయ్యెదరు.

వేదాంతములో మాయావాదమునుగుఱించి నొక్కి చెప్పినవారు శంకరాచార్యులవారు. వేమనను గుఱించి వేమన శిష్యుఁడొకఁడు చెప్పిన యీక్రింది పద్యములోని మాయయనుమాట యామహామహుల సమకాలికత్వమును రుజువుపరచుచున్న దనవచ్చును—

క. తామరయందుననీర్వలె, వేమనజరియించుచుండె వెదకుచు శివునిన్
ఈమాయ నమ్మగారాదీమనమునఁ దెలియరాదు యీశుని వేమా!

---

6. ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక సం 52, సంక 3, 4
7. వేమన, పుట 114

బ్రాహ్మణ కులము

వేమనకుల మేమి యనుప్రశ్ననుగురించి—వేమన బ్రాహ్మణుఁడనియు, రాజనియు, జంగ మనియు నిత్యాదులుగాఁజెప్పబడుచున్నాడు. వేమన పద్యములనుఁ గొన్నిటినిఁ జూడగా నతఁడు బ్రాహ్మణుఁ డను విషయము విశదమగును. ఈ పద్యములను గమనించుము—

ఆ. వె. ద్విజకులమ్మునందు తేజరిల్లుచు బుట్టి,
తాఁ దరించి, యొరుల దాట జేయ
లేనియాత డున్న లేకున్న నొక్కటె ॥విశ్వ॥

ఆ. వె ద్విజుల ఖేదబెట్టి, తిట్టదొడగువాడు
మృతినిబొంది, తాను వెతలబడగఁ
గాలుదరిని జేరుఁ గడ తేఱలే డయా॥విశ్వ॥

అని శపించుచున్నాడు. ఇట్టిపద్యములను జూడగా నతఁడు బ్రాహ్మణకులములో బుట్టి శంకరాచార్యులవారిలాగె సన్యాసియై లోకోద్ధరణకు పాటుబడె నని చెప్పవలసివచ్చుచున్నది.

అతడు మకుటములోకూడ నాభావము నె చేర్చినాడా? విశ్వదుడు అనగా జగత్తునిచ్చిన (సృష్టించిన) వాడు, అనగా బ్రహ్మ. అట్టివాని కభిరాము డనగా ప్రియమైనవాడు. అనగా బ్రాహ్మణుఁడు. అ ట్లాతని కులము మకుటములో గర్భితముగా కనబడుచున్నది.

పూర్వకవులలో బ్రాహ్మణేతరకవులు పేరునకుండవచ్చును. వర్ణాశ్రమధర్మాలను విధిగా పాటించిన యాకాలములో కవిత్వము చెప్పెడికులమే యొకటయినది కదా! ఇతరవర్ణాలవారికవిత్వము తగిన ప్రమాణముల నందుకొనుట సామాన్యము కాదు. కావున నట్టివారి కవిత్వ మడుగున బడియుండును. ఎక్కడనో యేచక్రవర్తియో యితర కారణములనుబట్టి యా నిబంధనకు మినహాయింపు కావచ్చును. అట్టి కారణములవల్ల నాకాలములో కవులు తమ కవిస్తుతులలో పేర్కొన్న

కవులు బ్రాహ్మణకవులే కాని, తదితరులుకా రని యంగీకరించవచ్చును. అట్టిస్థితిలో వేమన పేరును కవులు తమ కవిస్తుతులలో పేర్కొనుటను బట్టి వేమన బ్రాహ్మణు డనువిషయమును గ్రహించవచ్చు.

అయితే వేమనకు కులభేదాలలోగాక, కులనాశనములో నమ్మక మధికము. కాబట్టి—

ఆ.వె. ఉర్వివారికెల్ల నొక్కకంచము బెట్టి
పొత్తుగుడిపి కులము పొలయఁజేసి
తలను చేయిబెట్టి తగనమ్మ జెప్పరా ॥విశ్వ॥

అని బోధించెను. ఈ తత్త్వమనాదిగా వచ్చుచున్నది.

వేమనచరిత్ర (1820) యను ద్విపదకావ్యములో వేమన కాపు కులమువా డని చెప్పబడినది. ఇది వేమనచరిత్రగాక మార్కాపురములో జన్మించి, కటారుపల్లిలో గురువుగారిచెంత శివసాయుజ్యమును చెందిన యొక వేమయ్యచరిత్ర మాత్రమె.

వేమన మతసాంప్రదాయికులలో నన్నికులములవా రున్నారు. వారు తమపద్యములలో నొక్కొక్కప్పుడు తమకులమును చెప్పుకొన్నారు. వేమారెడ్డి యనునది యట్టిసంబోధనమాత్రమె యోగి రాయడు వేమా, దేవరవేమా అను మకుటములుకూడ గలవు. వేమన్న దేవుడిగా నెంచబడినపిమ్మట దేవరవేమా యని సంబోధింపబడె నని చెప్పవచ్చును.

వేమన జననకాలము

వేమన పుట్టినసంవత్సర మని చెప్పబడెడి పద్య మొకటి కనబడుచున్నది.

క. నందనసంవత్సరమున పొందుగ, కార్తీకశుద్ధపున్నమినాడున్
వింధ్యాద్రిసేతుబంధన, సందున నొకపేరు జేలు సరగున వేమా!

ఆటవెలదులు గల వేమనశతకములో నీకందపద్యమునకు తావు లేదు కాబట్టి అది వేమనవ్రాసినది కాదు పైగా దీనిలో మూడవ చరణములో ప్రాసస్థానము తప్పు ఇట్టితప్పు పద్యము వేరెవరిరచన?

పై పద్యమునుబట్టి కాలనిర్ణయము చేయుట యసాధ్యము. ఎందుచేత ననగా, దీనిలో వారము పేరు చెప్పబడలేదు. వేమన క్రీ. శ. 800 ప్రాంతపు వాడని చెప్పుకొనునప్పుడు, నందన సంవత్సరములు క్రీ. శ. 752 లోను, 812 లోను వచ్చినవి వేమన క్రీ. శ. 752 న జన్మించెను. అని చెప్పవలసివచ్చును. అట్లు చెప్పుట కాపద్యమె యాధారముకా నవసరములేదు.

ఆపద్యము వేమనరెడ్డిపద్యాలు అనుపేరుగల తాటాకుప్రతిలో[8] నున్నది. వేమన మతసాంప్రదాయికుడైనయొక రెడ్డికులస్థుడు తన్ను గుఱించి చెప్పుకొన్న యహంభావపద్యము కావచ్చును.

వేమన జీవితము

వేమన జీవితములోని ముఖ్యఘట్టములు, ఘటనలు మనకుఁ దెలియవు. అతనిభావాలుమాత్రము తెలియుచున్నవి. అతఁ డెప్పుడు పుట్టెను? తలిదండ్రు లెవరు? ఏమిచదివెను? పెండ్లియైనదా? సంసారము చేసెనా? కుటుంబజీవిత మేమి? వృత్తియేమి? ఎప్పుడు శివైక్యమును జెందెను? మొదలైనవిషయములు మనకుఁ దెలియవు.

ఆ. వె. కామి గానివాఁడు కవిగాఁడు, రవిగాఁడు
కామిగాక మోక్షకామి గాఁడు
కామియైనవాఁడు కవియగు, రవియగు.

అని చెప్పినభావమునుబట్టి యతఁడు కొంతకాలము సంసారికాఁబోలు ననవచ్చును. పిమ్మట విరాగియై యవధూతగా సంచరించి యుండవచ్చును.

8. వంగూరి సుబ్బారావుగారి వేమన, పుట 39.

ఆ.వె. తల్లిగర్భమందుఁ దా బుట్టినప్పుడు
మొదట బట్టలేదు, తుదను లేదు
నడుమ బట్ట కట్ట నగుబాటు కాదొకో ॥వి॥

అనునవి యవధూత పలుకులే కదా!

వేమనకవి మొదట జారుఁడై పిమ్మట విరాగి యైనా డను నపవా దొకటి కలదు. దీనికి నొక్కటె యాధారముగా కనబడు చున్నది. వేమన యాటవెలదులలో పద్యములను వ్రాసెను కదా! ఆటవెలది యనుపదమునకు వెలయాలను నర్థమును గ్రహించిన పామరులు వేమనమహాయోగినిగుఱించి పుక్కిటికథలను పుట్టించిరి. అంతకంటె నిజము లేదు.

వేమన మకుటము

వేమనవ్రాసినమాటలలో కాఠిన్యమెక్కుడనైన నున్న దన్నచో నది యాత డుపయోగించిన 'విశ్వదాభిరామ వినుర వేమ' యను మకుటములోనె దానికి చాల వ్యాఖ్యానములు బయలుదేరినవి. ఏవిషయమునైన బహుసరళముగా వేమన చెప్పును. అట్టిసందర్భములో నాతఁ డేర్పరుచుకొన్నమకుటములోకూడ సారళ్య మున్న దని భావించవచ్చును.

అతడు తాను బ్రాహ్మణుడ నని మకుటములో తెలియజేసి కొన్నా డని యిదివరకు వ్రాసితిని. అట్లె మరొక యర్థమునుకూడ గ్రహించవచ్చును. వేమన శివాద్వైతి యనువిషయ మెల్ల రెరిగినదె ఆయర్థముకూడ మకుటములో గనబడుచున్నది. విశ్వదుఁ డనగా జగత్కర్త, విశ్వనాథు డైనశివుడు. అట్టివానికి నభిరాముఁ డనగా ప్రియమైనవాడు. కాబట్టి శివునికి ప్రియమైనవాడా వేమా యని మకుటమును వ్యాఖ్యానించవచ్చును. ఇది యశోకచక్రవర్తి వాడిన దేవానాంప్రియశబ్దమువంటి దని చెప్పవచ్చును.

వేమన కవిత్వము

వేమన యెంతపెద్దభావమునైన కొద్దిమాటలలో కుదించి చెప్ప గలడు. దానినె పాల్కురికి సోమనాథుడు—

అల్పాక్షరముల ననల్పార్థరచన
కల్పించుటయు కాదె కవివివేకంబు.

అనెను.

వేమనచెప్పెడిభావము తేటగా, సూటిగా, ఘాటుగా నుండును. జుగుప్స కలిగించెడిస్త్రీవర్ణన లతనివి కావు, వేమయ్యలవి! అతని మాటలలో మోటుదనము లేదు. అతనిభావము లెంత గొప్పవో భాషకూడ నంతె. అన్నివిషయములనుగుఱించి సూత్రప్రాయముగా చెప్పెడి యలవాటు. కాబట్టె యాతనివాక్యము లెన్నియో సామెతలై వ్యాపించినవి.

సీసపద్యముకొన నుండెడియాటవెలదిపద్యమునకు ప్రత్యేకప్రతి పత్తి నాతడు గల్గించెను. కందపద్యానకి తిక్కన యైతే, యాటవెల దికి వేమన.

వేమనశైలి కవులకుసెరవడి, అతని సులభశైలిని గంభీరభావ మును, వివేకమును మనకవు లలవరచుకొనియున్నచో, మనవాఙ్మ యము నానాటికి గుంటపువ్వులు పూచి, కుక్కమూతిపిందెలను కాచి యుండదు. దైవభక్తికి శత్రువు మూఢభక్తికదా!

ఉపమానములు

వేమన చెప్పెడియుపమానములు చాలచిత్రముగా నుండును. బహుసామాన్య మైనవస్తువులతో పోల్చి యతడు వింతగా చెప్పును. మనము నిత్యమును జూచెడినీటిచుక్కలె, తెల్లవారుజామున సూర్యో దయమప్పుడు, గఱికకొనలనుండి వ్రేలాడుచు ముత్యములుకాని వేరే మియు కావనిపించును. అట్లె వేమన యుపమానములను; అట్టివె కాళిదాసమహాకవివె కూడ.

వేమనయుపమానములకు నుదాహరణలు కావలసినన్ని—

పచ్చికాయ దెచ్చి పడవేయ ఫలమౌనె
కంచుమ్రోగునట్లు కనకంబు మ్రోగునా
పుట్టమీఁదగొట్ట భుజగంబు జచ్చునా
పుట్టలోనచెదలు పుట్టవా గిట్టవా
పంది పిల్లలీను పదియు నైదింటిని
చెప్ప దినెడికుక్క చెఱకుతీ పెరుగునా
మేడిపండుచూడ మేలిమై యుండును.

చీకటిలోనువస్తువునుఁ జూపించుటకు దీప మేలాగుసాయపడునో, నా లాగె యొకసూక్తియొక్క భావమును నుపమానము విశదపరచును.

నీతి; అచలమతము

వేమన సంఘమును, ప్రపంచమును, తరచిచూచినవాడు. సాంఘికాచారములు మతసంప్రదాయములు మున్నగువాటిని బాగుగా పరిశీలించినవాడు అతడు సంస్కరణాభిలాషి కాబట్టి సంఘములోని దుష్ప్రవర్తనను మోమోటపీడి విమర్శించినారు. తాఁను జెప్పెడిదాని నొకరు మెచ్చుకొనిరా లేదాయనునది యతని ప్రశ్న కాదు. రోగి యొక్క యనారోగ్యమును నిర్మొగమాటముగా తెలియజేయు వైద్యునివంటివాడు వేమన.

వేమన కేవలము నీతిపద్యములనుమాత్రమె వ్రాయలేదు. మనమతములోని దురాచారములను ఖండించినాడు.

ఆ. వె. ఆత్మశుద్ధి లేనియాచార మదియేల?
భాండశుద్ధిలేని పాక మేల!
చిత్తశుద్ధిలేని శివపూజ లేలరా?

అని నేరుగా ప్రశ్నించినాడు. తలలు బోడులైన తలపులు బోడులా యని లోపలిమలినమును జూచుకొ మ్మనినాడు.

కర్మకాండకును, మంత్రోపాసనకును మించినది ద్వైతోపాసన యని యెలుగెత్తి చాటినాడు—

ఆ. వె. కల్లగురుఁడు కట్టు నెల్లకర్మంబులు,
మధ్యగురుడు గట్టు మంత్రచయము
ఉత్తముండుగట్టు నొక్కసామ్రాజ్యంబు ॥విశ్వ॥

అద్వైతము నతఁడు వల్లించుచు—

ఆ. వె. నిన్నుఁజూచెనేని తన్ను దా మరచును
తన్ను జూచెనేని నిన్ను మరచు
ఏవిధమున మనుజు డెరుగు నిన్నును దన్ను ॥వి॥

అని ప్రపంచకమును విడనాడని తత్త్వమును బోధించినాడు. అతఁడు వ్రతాదులను నిరసించినాడు.

ఆ. వె వ్రతము లెన్నియైన పట్టిచిక్కలె గాని
ఆత్మ చిక్కగాన నలవిగాదు.
ఆత్మచిక్క బాపునతడె పో ఘన యోగి ॥ విశ్వ ॥

అనినాడు. విగ్రహారాధన యన నతనికి బొత్తిగాసరిపడదు. రాళ్ళు దేవుడైన రాసులు మ్రింగవా యని ప్రశ్నించినాడు.

ఆ. వె. శిలలు జూచి నరులు శివు డని భావింత్రు
శిలలు శిలలుగాని శివుడు కాదు
తనదులోన శివుని తా నేల తెలియడో! ॥విశ్వ॥

అని విస్తుపోయినాడు.

వేమన గురువు, బ్రహ్మచర్యము, నడత, జ్ఞానము, శివాద్వైతము ముఖ్య మనెను. శంకరభగవత్పాదు లద్వైతమును బోధించగా, సమకాలికు డైన వేమన సంఘమును, మతమును విమర్శించుచు జ్ఞానమును బోధించినాడు. వేమన తనప్రచారము నాంధ్రదేశమునకె పరిమితము చేయుగా, జగద్గురువు లైన శంకరాచార్యులువారు హిందూదేశ మున్నమూలలను వ్యాపింపజేసిరి.

వేమన బోధించిన వేదాంతమున కతనిశిష్యు లచల మతము లేక బయలు మతము నని పేరు పెట్టుకొనిరి.

వేమన మనసంఘమున కొక పెద్దమేలును జేసెను. అదేమనగా - సంఘములోగాని మతములోగాని విమర్శదృష్టిని గలిగించెను. ఎవరేది చెప్పినను నమ్మినయెడల నది మూఢభక్తి యగును. అందువలననె యాకాలములో నర్థము లేని యంతము లేని మతసంప్రదాయము లున్నవి. దీపమునకు మసి పట్టిన దోష మెటువంటిదో మతమునకు మూఢభక్తి యటువంటిది. ఈనాడు మనకు సంఘములో కొంతవైన విమర్శదృష్టి యున్నదనిన నదికొంతవరకు వేమనబోధనలవల్లనె యని భావించవచ్చు.

కూటవేదాంతము-అవినీతి

కూటవేదాంతము గమ్మత్తుపద్యములను వేమన సృష్టించెనా? దానినిగుఱించియైన వేమన ఢంకామీద దెబ్బకొట్టినట్లు చెప్పును. అంతియేగాక యతనిభావము నిర్మలమైన గాజుపలకలోనుండి చూచినట్లుండును. కాబట్టి దీనిభావమేమి తిరుమలేశ' వంటికవిత్వము వేమయ్యలది, గంజాయి బైరాగులదికాని, యతనిది కాదు.

బ్రహ్మచర్యమును, సత్ప్రవర్తనను బోధించిన వేమన మోటైన పద్యములను వ్రాయుడు. ఆ చెత్త యంతయు బైరాగి వేషధారుల బండసృష్టి.

వేమన యనంతరము

ఆ మహాకవి ఎంతకాలము జీవించి నిర్యాణము చెందెనో మనకుఁ దెలియదు. బాగుగ ముసలివాడై ప్రపంచమును వదలియుండును. ఆతని యనంతర మాతనిశిష్యు లిట్లు వర్ణించినారని చెప్పవచ్చు—

క. తామరయందున నీర్వలె
వేమన జరియించుచుండె వెదకుచు శివునిన్
ఈ మాయ నమ్మగా రా
దీమనమునఁ దెలియరాదు యీశుని వేమా!

క. వేమన్నా! నీమహిమల
వేమన్నా! తెలియ వింక నెటువలె నన్నా!
వేమన్నా! నీచిత్తము
వేమన్నా! నీవె మాకు, నెవరు గ తన్నా!

అని యాక్రోశించిరి పాపము

వేమన్న మహిమాన్వితు డనినా రామతసంప్రదాయికులు అతఁడు దేవు డనుదాక విడిచిపెట్టలేదు. అయితే యిటువంటి మాటలను వేమన యొప్పుకొొన డనునది వేరువిషయము.

క. ఆమడ కామడ కడవులు
గ్రామంబులు, చెరువు, నదులు, కర్మము నెంతే
తా మెందులోన దిరిగిన
వేమన తోడగుచు వచ్చు వెంటనె వేమా!

ఈ పద్యమునకు బ్రౌన్ దొర తననిఘంటువులో నుదహరించి వేమనయనగా దేవు డనునర్థమునుఁ జెప్పినాడు. పామరుల జ్ఞానము పతాకనందుకొొన్నది పాపము!

నూతన ముద్రణ

వేమనపద్యముల నచ్చువేయువా రకారాదిగా గాని, వర్గీకరించి గాని యచ్చువేయుటకంటె యీ క్రిందిక్రమమును పాటించుట మేలు—. ఆటవెలదులు—ఉపమానములుండి చివర విశ్వదాభిరామ వినరవేమ యను పూర్తిమకుటము గలవి. 2. ఆటవెలదులు—ఉపమానములు లేకుండ పూర్తిమకుట మున్నవి. 3. ఆటవెలదులు— కడపట నేదో సంబోధన యున్నవి 4. గీత పద్యములు ఉపమానములున్నవి. 5. గీత పద్యములు—ఉపమానములు లేనివి 6. కందపద్యములు 7. సీసానుదులు 8. వృత్తాదులు 9. పదములు 10. ఇతరములు. అవసరమైనచో ప్రతి భాగము క్రిందను నీతి వేదాంతము మొదలైనవిగా వర్గీకరించు కొొన వచ్చును.

ముగింపు

సుమతీశతకమునకు తెలుగుదేశములో గొప్ప ఘనత యున్నది. దానిని మించినది వేమనశతకము. వేమనయొక్క నూఱు పద్యములను మాత్రమె వ్రాయగా, నవి వైదువేలుగా పెరిగినవి. అమితాశ్చర్యము! ఈ మాదిరిగా గ్రంథము పెరిగినకవి ప్రపంచములో మరియొక్కడున్నాడో. లేడో!

వేమన వ్రాసిననూరుపద్యములు గల శతకము పరిశోధకులు శ్రమపడి బైటపెట్టెదరుగాక!

శ్రీః

చీనా దురాక్రమణము

[యక్షగానము]

(శ్రీ దామెర రాజగోపాలరావు.

గతసంచిక తరువాయి

సీ॥ ప్రాచ్యపాశ్చాత్య ప్రపంచంబునందలి
నిఖిలాప్త రాజ్యాధినేతలార!
శాంతికాముకులార! సౌహార్దమతులార!
సౌజన్యవరులార! సౌమ్యులార!
ఏరాజ్యకూటమిఁ జేరఁబోమను మా వి
ధానంబు మన్నించి, తగ నెఱపిన
మీసానుభూతికి, మీదుసాయమునకు
మాయెడ మీ యభిమానమునకు,
గీ॥ సర్వదా కృతజ్ఞుల మేము; సమ్మదమున
భారతీయుల యెల్లరపక్షమునను,
నాహృదయపూర్వకాభివందనము లివిగో,
స్వీకరింపుఁడు, మీకు సర్పించుచుంటి.

వ॥ అంతట చీనానియంత భారతదేశమునకు సాహాయ్యము సఁదించుచున్న పాశ్చాత్యరాజ్యాధిపతుల నెల్లరఁ గనుకట్టుఁదనమున దిసంతుకొట్ట వా రేమనుచున్నారు.

ఏ ల లు—

మంచిచెడ్డ లెంచకుండ, సంచరించుచుంటి వీవు,
వంచన యది నీదురూపురా, ఓ చీనివాఁడా! క్రించుఁదనమె నీకుఁజూపురా!
లగ్గు కూర్చినట్టివారి, కెగ్గును దలపెట్టినావు;
సిగ్గుకలదా, యింతకంటెను? ఓడుండఁగీఁడా!, తగ్గు, తగ్గు, నేఁటికైనను॥

వ॥ చైనీయుల ననేకుల హతమార్చి యసువులఁ బాసిన యొక దళాధిపతి తండ్రి ప్రతాపుఁ డనువృద్ధుఁడు తన్ను నోదార్పవచ్చిన యిరుగుపొరుగువారితో నే ట్లనుచున్నాఁడు.

శా॥ కాలంబెల్లను జెల్లి చచ్చుటయొ, రోగగ్రస్తమై చచ్చుటో,
యాలోగండమువచ్చి చచ్చుటగొ, తథ్యంబెమ్మొయిం బ్రాణియా
నేలం బుట్టినదాట్టి, యట్టి తుదికం బెన్ మాతృదేశార్థమై
యాలంబందునఁ జచ్చినన్ యశము స్వర్గావాసముం దక్కెడున్॥

శా॥ నా వీరాత్మజుఁ డేగె స్వర్గమునకుం, దచ్చింత లే దింతయున్;
నే వృద్ధుండను నైతి, యుద్ధమునకున్ సిద్ధంబు కాజాల; న
య్యో! వైరిన్ మనగడ్డనుండి తఱుమన్ యుద్ధానకుం బంపలేఁ
డే వేఱొక్కఁడు పుత్త్రుడంచు, నిపు డెంతేఁ జింతలోఁ దోఁగితిన్.

వ॥ నంగ్రామరంగంబున నున్నమగనికి శశిరేఖ యనుజవరాలు వలపువక్కణకమ్మ వ్రాసె నట యెటువలెను.

ప్రాణేశ్వరుల పాదపద్మములకు నమస్కారము. మిము మఱి మఱి తలఁచుక వ్రాయున దేమన- నిచ్చట నేను సేమంబు, మీ సేమంబు తెలుపవలెను. నే నేమిచిక్కులు పడుచుంటినో యన్నవంత సంతయుయిన వలదు మీకు. అన్నివిధంబుల నన్నుఁ బ్రభుత్వంబు సాకుచున్నది కన్నతల్లివోలె. నాకు నేలోపమును లేదు, మీరు చెంత

లేనిలోప మొక్కటిదక్క యింతవఱకు మీరు విజయంబుసేకొని యుంటి రెపుడువత్తు రని వేయికనులతో వేచియుంటి. చీనివానివలె నీమారుఁడు క్రూరుఁడు, తరుణముఁ గనిపెట్టి దండువెడలినాఁడు; సర్వజ్ఞునికే యుపచారము తలపెట్టినాఁడంట! ఇట్టివాని కింక మనబోఁటి వారల కొక లెక్కయా? వానియాగడ మేమి వ్రాయుదాన? ఆచీనివాని ఫిరంగిమ్రోఁతలరీతిఁ గోయిలకూఁతలు వచ్చిపడెను. మఱియుఁ దురకల దుష్ప్రచారమువోలె మలయుచున్నవి కమ్మతెమ్మెరలు, అమ్మరునకుఁ దోడయినాఁడు తారాప్రియుండు. అల్లతురకల దైవము కాఁడె వాఁడు? వీరిబారినుండి మనలఁ బ్రోవుమనుచు, నిత్య మేను ముక్కంటికి మ్రొక్కుచుంటి. ఎదురుచూచు మీకోసము ముద్దులు, ప్రియ!

ఇట్లు,
భవదీయచరణదాసి,
శశిరేఖ.

వ॥ ఈవైఖరి నాశశిరేఖ లేఖ రెండును వ్రాసి, యంతట వాకిటఁ బురివిప్పి నాట్యమాడుచున్న నెమలిని జూచి యేమనుచున్నది.

ఓ మయూరమా! భారతజాతీయవిహంగమవు, దేవతాసేనానికి వాహనుండవు. వాగ్దేవతకు నభిమానపాత్రుండవు, కళాకుశలుండవని నిన్ను నొక్కసాహాయ్యము యాచించుచున్నాను. యాచన విఫలమయ్యె, గుణాఢ్యుని యాచించుటమేలు; సఫలమయ్యె నధముని యాచింపరా దందురు.

నీ యజమాని సీపాయుద్ధరంగములో నున్నారఁట. పోయి వారికి భద్రమ్ముగా నీకమ్మ యిచ్చిరమ్ము. సీపా నీకుఁ దెలుసునా? తెలియదు అట్లయినఁ జెప్పెద విను—

తూరుపుదిక్కుగాఁ బోయినచో మనసీమ కావల నుత్కళ దేశము. అచ్చటఁ బూరీపట్టణమ్మున జగన్నాథస్వామి వేంచేసి యున్నారు. వారిని దర్శించుకొని మఱిపొమ్ము నీకు శుభము కలుగును.

ముంగల వంగభూమి. అందు గంగాజలంబునఁ బరిశుద్ధుడనై కొంతసేపు విశ్రాంతితీసికొని బయలుదేరుము.

తదుపరి ముష్కరు లైన తురుష్కుల రాజ్యమువారు మన యెడల ద్వేషభావముతో నున్నారు. నీకు హాని తలపెట్టెదరు. జాగరూకుడవై వేగముగా నచ్చోటుదాటి పొమ్ము.

పిమ్మట నస్సామురాష్ట్రము. అందు మణిపురి యనుపురము కలదు. అచ్చట మచ్చెకంటు లొయ్యారము మొలుకబోయుచు నాట్యములు సేయుచుందురు. నాట్య మన్నంతనే మేనుమఱచిపోవు నీ వయ్యెడనాలస్యము సేసెదవేమోసుమా! అప్పులకార్యము తీర్పఁబూనినవారు జాగుసేయరుగదా!

ఏ క తా ళ ము—

వచ్చెను సత్తితీ నెచ్చెలి యొక్కెడె, యచ్చెలువతోడ ముచ్చటలాడ॥

వ॥ వచ్చి యచ్చిగురాకుఁబోడితో నామె యే మనుచున్నది.

జంపెతాళము—

వినలేదె యిటువంటి విడ్డూరమీనాఁడు వనజాక్షి!వలవంతపలిసెనీ తెలివి

వ॥ అన విని శశిరేఖ యామెతో నేమనుచున్నది.

శశి :- ఎప్పుడు వచ్చితివి? ఒప్పులకుప్ప! ఒయ్యారిభామ! విశేషము లేమైనఁ జెప్పవా!

చెలి :- ఓ వన్నెలాఁడి విన్నావటే? కాళిదాసమహాకవి యేమన్నారో?

శశి :- ఏమన్నారే ?

చెలి :- 'కామార్తా హి ప్రకృతికృపణా శ్చేతనాచేతనేషు' అన్నారు.

శశి :- అంటే ?

చెలి :- అంటే కామార్తు లయినవారికి యుక్తాయుక్తజ్ఞాన ముండదు అని దానితాత్పర్యము.

శశి :- ఆమాట యిప్పు డెందులకే ?

చెలి:- ఎందులకా ? నీపాసంగరరంగ మెక్కడ ? నీవలపువక్కాణకమ్మ నీనెమ్మి పట్టుకొనిపెళ్లుట యెక్కడ ? చందమామగుక్కిళ్లుగాక యెక్కడి కెక్కడే ?

వ॥ అనుటయు శశిరేఖ యే మనుచున్నది.

ఆటతాళము —

మండె మేళములాడఁ బోవక, సుందరాంగి! చెప్పుమ!

ముందుగా, మనవైరులుండినచంద మిపుడు.

వ॥ దానికి నెచ్చెలి యేమనుచున్నది.

చెలి:- మిత్రులన్నవారుసైతము త న్నాడిపోసికొనఁ, జీనానియంత కొలంబో ప్రతిపాదనముల నంగీకరింపను లేక, నిరాకరింపను లేక తబ్బిబ్బు పడుచున్నవాఁడే.

శశి :- అట్లయిన మనవా రేమిసేయుచున్నారే ?

చెలి :-వినలేదా ? ఆసంగతి మొన్న మనప్రధాని సెలవిచ్చియున్నారు.

శశి :- ఏమని సెలవిచ్చియున్నారే ?

వ॥ అచ్చెలి వాక్రుచ్చెనఁట యెటువలెను.

త్రిపుటతాళము—

త్యాగశీలురు, ధైర్యశాలురు, నైన భారతపౌరులారా !
జాగరూకుల మై మెలఁగుట బాగుసుండీ !॥
వైరి వెనుకకుఁ దనకుఁ దానుగఁ, బోరు మానుకపోయినాఁడని,
యూరకుండుట తగదు; మోసమె యుండనోపు॥
శక్తికొలఁదిని నెల్లరును మనసైనికులకై ధనము సాయము,
రక్తదానము సేయవలె ననురక్తి మీఱ॥
కనక మిత్తురుగాక, మీరలు ఘనముగ, విదేశముల వద్దను,
మనకు లేనివి యాయుధంబులు కొనుటపొంకె॥

గీ॥ అవిరళంబుగ సాగుచున్నది మన సక
లప్రణాళికల్ నేఁడు జయప్రదముగ :
హాలికుల్ కృషిచేసి యాహారధాన్య
ములను బండించుచున్నారు పుష్కలముగ ॥

గీ॥ సరగున నితరోత్పత్తులు జరుగుచుండెఁ ;
గోట్లకొలఁది సైన్యము సమకూడె; మేటి
యాధునికయుద్ధసామగ్రి నప్పువెట్టి
చాల తెచ్చితి మగ్రరాజ్యాలనుండి॥

క॥ కర్మాగారములు మనవి
నిర్మాణ మొనర్చుచుండె నిఖిలాయుధముల్;
దుర్మతు లీచైనీయుల
నోర్మివహించిన విడువక యుడిగింతు మిఁకన్॥

వ॥ అనవుడు శశిరేఖ నెచ్చెలితో నే మనుచున్నది.

ఆటతాళము—

మానుగ మనపృథానిమాటలు వీనులకు విం దాయెఁ
జానరో! నాయుల్ల మిప్పుడు చల్లనాయె॥

చెలి:—ఈముచ్చట నీకుఁ జెప్పుటకే వచ్చితినే నెచ్చెలీ !

శశి :— రావే భరతమాతకు ధవళంబులు పాడుదము.

వ॥ అని యద్ధవళాక్షులు ధవళంబులు పాడిరఁట యెటువలెను

ధవళములు—

జయజయ పావనధాత్రీ ! జయ భారతజనయిత్రీ !
జయజయ దేశమతల్లీ! జయ ప్రియకల్పకవల్లీ !

వ॥ మఱియు నప్పుణ్యాంగనలుమంగళహారతులిచ్చిరఁట! యెటువలెను.

జంపెతాళము—

మంగళము నిస్తులామలభారతావనికి,
మంగళము సద్ధర్మమాణిక్యఖనికి
మంగళము కమనీయమహనీయసుచరితకు,
మంగళము మునితపోమహిమాభరితకు,
జయ మంగళమ్ నిత్యజయమంగళమ్.

— భరతవాక్యము —

ద్విపద—

అని నీలనీరదశ్యాముని పేర, దసరారు వైకుంఠధాముని పేరఁ,
బొనరారు చిత్రాద్రిపురిని వెలసిన యెనలేని శ్రీ వేంకటేశ్వరుని పేరఁ,
బేర్చినభక్త్యమైఁ జెంపెసలారఁ, గూర్చె దామెర రాజగోపాలరావు
హావణుగాఁ జీనాదురాక్రమణ మను నవనవయక్షగానం బొకటి; యది
యాచతురబ్ధిధరావలయమందు, నాచంద్రతారార్కమై శోభిలుఁగాక !॥

[ఆకాశవాణి విజయవాడ కేంద్రము సౌజన్యముతో]

'ఆంధ్ర శిల్ప కళామతల్లి అమరావతి అచ్చటి ఖననపరిశోధనలు'
శ్రీ ఇంగువ కార్తికేయశర్మ.

గతసంచిక తరువాయి

కానరాదు. అట్లే "ఇథ"కూడ చాలమార్లు "గీర్నారు", ధౌలి రాతిశాసనములలో కానవగును. దీనినిబట్టి యశోకుడు స్వహస్తముచే శాసనమును వ్రాసి దానిని శిల్పులచే రాతిపై చెక్కించెడివా డన్నమాట.

వరుస 3 :- జనో బహుని - అనగా జనోబహూణి- 'సకల జనానికి' యున్నమాట. ఈ ప్రయోగము గీర్నారు, షాహబజ్‌గార్హి మొదలగుచోట్ల శాసనములలో కానవగును.

వరుస 4 :- "అనుసుయంతిస-", ఆఖరి'స'తరువాయి యొక యక్షరపు'హ్రస్వము కానవగును. ఇది"యె". అట్లయిన "అనుశ్రూయంతి తత్ మయా," యగును. "అనుసుయంతి" అనుపద మశోక శాసనములలో లేదు. కాని వరుసయొక్క శైలినిబట్టి, యర్థమునుబట్టియు బౌద్ధధర్మములను వర్తింపజేయుటచే నిది తప్పక యశోకశాసనమే యని నిర్ణయింపనగును. "ధర్మపర్యాయము"లనుగూర్చి యశోకుని, కలకత్తా- బేరట్ చిన్నరాతిశాసనములలో మిగుల ప్రస్తావించియున్నది.

వరుస 5 :- రచ్ఛిజితి విజయె- "ఛిద్యతే విజయే లేక విజయః" ఛేదింపబడినవిజయము. ఈ "విజయః" అనుపద మశోకుని 13వ రాతిశాసనములో పలుమార్లు చెప్పబడినది. ఈ శాసనములో ప్రత్యేకించి యశోకచక్రవర్తి "విజయ మనిన మానవహృదయాలను ధర్మబోధచే జయించుటయే కాని బాహుబలసామర్థ్యముతో లొంగదీసుకొనుటగాదని" వ్యక్తము చేసినాడు.

వరుస 6 :- "రమ మెపి-" అభిధ మమపి ఆతర్యాత మరల నేనుకూడ — అసంపూర్ణముగా నున్నది. ఏడవవరుసలో మూడక్షరములభాగములు కానబడుచున్నవి. కాని చదువ నలవికాదు.

శాసనము పూర్తిగా నన్నివరుస లుండెడిదో ప్రకృతములో లభించిన యీ భాగముద్వారా యూహించుటకసాధ్యముగా నున్నది. మన దురదృష్టవశాత్తు లభ్యమయిన యేవరుసకూడ పూర్తిభావము నిచ్చుటలేదు. పైగా వరుసలలోని యక్షరములు సంపూర్ణముగా లేవు. కాని యీశాసనములోని యక్షరముల చెక్కడమునుబట్టి ప్రాకృతశబ్దప్రయోగమునుబట్టి పదములవాడుకనుబట్టి యిది యశోక చక్రవర్తియే యుండవగు నని ధృడ మగుచున్నది. ఇదివరలో బర్గెస్, శాసనములనుబట్టి స్తూపనిర్మాణకాలమును క్రీ॥పూ॥ 2వ శతాబ్దమగు నని యూహించెను. కాని మరొకశతాబ్దము, ముందుగ నుండె నని తెలియుచున్నది.

చైనీసుయాత్రికుడు "హ్యుయన్ త్సాంగ్" (Watter's on yuan chwang's travels in India, vol II. PP. 214, 216, 226.), ధరణికోటకు వచ్చె ననియు, నిది మహాంధ్రము (తలన్ లోలో) లోని (తమెనచెక) యనియు చెప్పియున్నాడు. కాని యశోకస్తూప మున్నట్లు చెప్పలేదు. కాని యీతడు (పింగికోల), పింగిపులో ననగా వెంగిపుర అను 'అంతోలో'కు పట్టణ మైనచోట నశోకస్తూప మున్నట్లు పేర్కొనియున్నాడు. ఇంకను మరొకటి "చూలియ" దేశము, అనగా మన "తెలుగుచోళ" ప్రాంతమున నున్నట్లు చెప్పినాడు. ఈ స్తూపము బహుశః కళింగదేశరాజధానియైన "కళింగనగరము" అదేమన నిప్పటి "ముఖలింగ మని చెప్పవచ్చును. ఈ యాత్రికుడు "శాలిహుండము"లోని యశోకస్తూపమునుకూడ చూచినట్లు కనబడదు. ఇచటకూడ నశోకస్తూప మున్నట్లు ప్రతీతి. పైగా క్రీ॥ పూ॥ 1-2 శతాబ్దములకు చెందిన యొకశాసనము "ధమ్మమహారాజస అశోక సిరినో" (ధర్మమహారాజ్ఞో అశోకశిరిణో) యని 'అశోకుని' పేరుతో స్పష్టముగా చెప్పుచున్నది. (Epigrapica Indica, Vol XXXI PP. 88-89.)

శ్రీరామాయ నమః

కవి మూర్ధన్యుని వాణి

శ్రీ శిష్ట్లా బాలకోటీశ్వరరావు.

తే. గీ. అస్మదనుదినపనిత కార్యక్రమమ్ము
క్రమగంభీర కావ్య ప్రకల్పనమ్ము
కాకపీశ్వర దుర్జనాఖర్వసర్వ
గర్వనిర్వాపణక్రియా ధూర్వహమ్ము.

(దివానక్తము)

అని యుపసంహితాహంభావముతో, దుర్ధర్ష వర్షారంభ విజృంభమాణపర్జన్యమువలె గర్జించిన కవికంఠీరవుఁ డనితరసాధ్యప్రతిభావ్యుత్పత్తులతో నాంధ్రగీర్వాణధీరగంభీర శారదారాధన మొనరించుచు నాధునికాంధ్రపండితకవులలో మూర్ధన్యుడయ్యె ననుట స్వభావోక్తియే యగును. తుల్యారామేశ్వరమునందు జన్మించి తండ్రిగారయిన వేంకటరాయమనీషివర్యుని చెంత విద్యాభ్యాసము చేసి నియమబద్ధుఁడై సకవియై—

శా॥ ఏ నేలా కృతకేతరామలపథం బీక్షించి చూపింపరా
దానందించినఁ గోపగించినఁ గరం బగ్గించినన్ దూఱినన్
మానంజాల గుణాగుణంబులను సంభావింతు దూషింతు స
న్మానంబో యవమానమో సరియనున్నన్ సత్కవుల్ కాకవుల్

(కవి – 4వ పద్యము)

అని మోమోట మించుకయును లేకుండ సాహసముతో వక్కాణించిన యీయన యారామద్రావిడశాఖీయుఁడు. కాశ్యపగోత్రుఁడు. కాకరపర్తివంశమణిమండనుఁడు. కృష్ణశాస్త్రినామధేయుఁడు. అద్వైతవిద్యామర్మజ్ఞుఁడు. అయురాగమరహస్యవిదుఁడు కవిమూర్ధన్య ప్రౌఢ కవిచంద్ర బ్రాహ్మీభూషణాదిమహాబిరుద శోభితుఁడు. హరిహరదేవపాదపద్మోపాసకుఁడు—

చ॥ నలినభవావరోధవదనగ్రథనప్రథమానవీటికా
కలహిమవాలుకామలసగంధసుగంధనిబంధురమ్ము లు
జ్జ్వలితతదీయనర్తనవిభాసురనూపురమంజుశింజితా
వళిమిళితమ్ము లంచితభవత్కవనప్రచురప్రసారముల్.

(కంచుఢక్క)

అని యేతత్కృతిభర్తచే గొనియాడఁబడినట్లు చెప్పుకొని తదుచితప్రౌఢకవితాచమత్కృతి బాహిరించిన శాస్త్రిగారు కాశికాభ్యుదయాదిమహాప్రబంధనిర్మాణము గావించిరి. స్వర్గీయు లగు నాంధ్రప్రదేశాస్థానకవులు, కవిసార్వభౌములు నగు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారి నాకర్షించిన వీరి భారతి నిరుపమానము, మనోహరము.

శా॥ భావశ్రీపరిపాకసంకలనహేవాకంబు, సత్కల్పనా
ప్రావీణ్యంబు, సురాపగాలులితధారాశుద్ధి యత్కావ్యమం
దావేశించునో తత్కవీంద్రులను ...... (కాశికాభ్యుదయము,
16వ పద్యము) రుంద్రానందముం బొంది సంభావించుచు—

శా॥ ఛందోభంగము సంతరించి యతులం జక్కాడి యశ్లీలమున్
జిందంజేయుచు భాష గూల్చుచు విసంధిన్ లీల సంధించుచున్
గ్రిందు స్మీఁదును గాన కాదికవులన్ నిందించుచున్ సంతతా
మందానందము నందు ప్రస్తుతకవింమన్యాళి.........

(కాశికాభ్యుదయము 17ప)

ని గర్హించుచు సుమారునలుబదిమైదుసంవత్సరములనుండిసాహితీకృషి సలుపుచున్న కవిమూర్ధన్యుని ముద్రితకృతులలోని సరస్వతీస్తుతులు పరిశీలించినచో రసజ్ఞులైన పాఠకులకు వీరి కాచదువులతల్లిపై గలభక్తి గౌరవములు, నామెస్వరూపస్వభావములకు సంబంధించిన నిర్దుష్టాభిప్రాయము తేటతెల్ల మగును.

తే. గీ. సకలనిగమవిశారద, శారదశశి
హాసభాస్వర, భాస్వరవ్యపగతరస
శుకవితతి, సుకవితతివక్త్రకనివాస
లోల, లోలవిలోచనం గేలుమోడ్తు.

(సంయుక్తాకల్యాణము, 6వ పద్యము)

శాస్త్రిగారి మొదటిపద్యకావ్య మిది. లక్ష్మీనరసాపురసంస్థానాధీశ్వరి కీకృతి యంకితము చేయఁబడినది. నూనూగుమీసాలనూత్నయౌవనములో నుప్పొంగు వీరియుత్సాహవిజృంభణ మీ శారదాస్తవమున నక్షరాక్షరరూపము తాల్చినది. పూర్వకవిప్రబంధబంధచిత్రకవిత్వపద్ధతులు కూలంకషముగా జీర్ణించుకొని శబ్దాడంబరముపై గల యాసక్తి నణచుకొనజాలని యీయన నాటిమనస్థితి యిందు స్పష్టమైనది. అయిన నీపద్యమునందలి ముక్తపదగ్రస్తాలంకారశోభ సుజనస్తవనీయము. ప్రయోగింపఁబడిన శబ్దార్థసారస్యము నవగాహించుకొనగలిగినచో శారదామధురరూపస్ఫూర్తి చక్కగా సాక్షాత్కరించును.

సంగీతసాహిత్యములు భారతీస్తనద్వయ మను నార్షభావము నూతగ గ్రహించి వీరు తమ రెండవ ప్రబంధ మగుచంద్రహాసవిలాసమున వాణి నీవిధముగ నాశ్రయించిరి.

మ. చనుదోయిం గడు చేపువారి కెరలన్ సంగీతసాహిత్యముల్
తను రేయింబవళుల్ భజించు నరు వాత్సల్యంబు సాకల్యమై
తనరారం జరితార్థునిం బొనరుపన్ ద్రావించు లోకత్రయీ
జననిన్ భారతి నాశ్రయింతుఁ గవితాసారస్యసంసిద్ధికిన్.

శారదావల్లభాదిబిరుదములు కించిత్ప్రయోజనాపేక్షతో స్వీకరించుటకు సంసిద్ధులై మాతోఁపతు లగుటకు జంకనిమహానుభావు లున్న యీకాలములో పాండిత్యము ప్రతిభ లోకజ్ఞానము పుష్కలముగా గలిగినకవిమూర్ధన్యుఁ డాయమ్మను జననిగా భావించి యర్చించుట

కొంత యమాయకత్వమునే సూచించుచున్నను సజ్జనస్తోత్రపాత్రమైన దనుటలో సంశయము లేదు. తల్లిని తల్లిగా పూజించిరి కావుననే శాస్త్రిగారు నేడు మహాకవు లయిరి. అంతేకాదు. కీర్తిశేషులు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారిచే మహానందముతో స్వీకరింపఁబడిన వీరిప్రౌఢకృతికన్య కాశికాభ్యుదయమునందు మరింత వినయముతో భారతిని ప్రశంసించిరి.

మ. అనయంబు న్నినుఁగొల్చి నీదుచనుబా లాకంఠముం ద్రావి మున్
ఘనకావ్యాళి రచించి మించిరఁట విఖ్యాతిన్ బురాసజ్జనుల్;
తనుపంజెల్లదె నన్ను సారకవితాధారం బ్రసాదించి నా
జననీ! భారతి! మామకీనకృతి విస్తారోన్నతిం గాంచఁగన్.

దయామయి యైనశారద కవిమూర్ధన్యుని ప్రార్థనము ననుమతించినది. అందుచేతనే కాబోలు! కాశికాభ్యుదయమునం దాద్యంతము వాణి వీణాగానము శ్రుతిపేయముగ నిక్వణించినది. గీర్వాణాంధ్రవాగ్దేవత యపారశక్తి నెఱిఁగినకవికంఠీరవుఁడు పండితరాయుల నాంధ్రీకరించుచు నిట్లనిరి.

మ. సరహాస్యం బగు నాత్మతత్త్వసుధ నాస్వాదించితిన్; కావ్యముల్
పరికల్పించితిఁ బ్రౌఢిమై రసికవిద్వాంసుల్ ప్రశంసింప; మేల్
బిరుదుల్ గొంటిని; ఘంటికాశతక ముద్వేలప్రథం గొంటి నీ
పరమాపారకృపారసైకధుర గీర్వాణాంధ్రవాగ్దేవతా!

(అన్యోక్తిముక్తావళి-౩ వ పద్యము)

నిజమే! కాకుండిన బ్రాహ్మీభామనుఁ డింతవిఖ్యాతిని సాధించుటెట్లు? శాస్త్రిగారికవిత్వము పరిశీలించినచో శ్రీనాథుఁడే మరల నీరీతి జన్మించినాఁ డనిపించును.

ఈయథార్థమును విశదముగా దృఢీకరించుటకో యన కంచుఢక్కను రచించినారు. శ్రీనాథమహాకవి కనకాభిషేకసన్మానము నందుట యిందలి యితివృత్తము. ఆ కవిసార్వభౌముని నేర్పంతయు నీ

ప్రౌఢకవిచంద్రుని లేఖినిలో నిమిడి క్రొత్తసోయగములు ప్రదర్శించి మధురసమధురధారలు కురిసినది. ఈకావ్యములో నాచారము ననుసరించి సరస్వతీస్తుతి నీయన పచరింపలేదు. కథ చెప్పుచు నాయకుఁడైనశ్రీనాథునిచే స్తవింపఁజేసినారు.

మ॥ చతురాస్యుం డగుస్రష్టయైన బలుకంజాలం డహో! నీసహా
యత లేకుండిన వేదసంచయము మాతా! వేదముల్ లేక యే
గతి ధర్మం? బది నేరకె ట్లుదితమౌ జ్ఞానంబు? తేద్జ్ఞానశూ
న్యతచే ముక్తి హుళక్కి; యన్నిటికి మూలాధార మీవే కదా!

శాస్త్రిగారి వైదికవిజ్ఞాన మంతయును నీపద్యమున నిక్షేపింపఁబడినది. వేదములపై నాయన కున్నగౌరవవిశ్వాసములకు నిదర్శన మీమత్తేభవిక్రీడితము.

ఇంక వీరు దర్శించిన శారదవీణ బలికించి మోహనరాగమరందము వర్షించుచున్నది గమనింపుడు.

సీ॥ స్వేచ్ఛ నగ్రాంగుళుల్ కచ్ఛపీతంత్రులం
దారోహణావరోహముల నెఱప,
తలమీఁదినెలవంకఁ దులకించు నెలనవ్వు
బొమ్మంచుమోవిపైఁ బొలసియాడ,
మూర్ఛనావేశాగ్రముకుళితాక్షులక్రేవ
చిన్నారిలాహిరీ చెంగలింప,
గొజ్జంగిరంగుచెక్కుల జగాజగరాల
తాటంకములు తళతళల నీన,
నలక లలికమ్ముపై నచ్చటచటఁ జెదరి
చిఱుచెమటచిత్తడుల నంటసిల్లి మెఱయ
వీణఁ బలికించు వరమేష్ఠిరాణివాస
మాంధ్రకవిచంద్రమునకుఁ బ్రత్యక్ష మయ్యె. (కంచుఢక్క-)

తనకు సాక్షాత్కరించిన పరమేష్ఠిరాణివాసమునే శ్రీనాథు నకుకూడ జూపించినారు. ఈపద్యమును పఠించుచో వీణావాదనపరవశ యైనవాణి సుందరముగా సురుచిరముగా మనకన్నులకు గోచరించును. చిత్రకారుఁడు కుంచెతో లిఖించి చూపఁగలిగినదానికన్న మిన్నగా నున్న దీవాక్చిత్రము !!

కృష్ణశాస్త్రిగారు సంస్కృతములో వ్రాసినఖండకృతి వ్యాజవ్యాహారము. దీనిని వీరు జన్మ మిచ్చిన-విద్య చెప్పిన పితృదేవులు శ్రీవేంకటరాయమనీషికి సమర్పించిరి. ఇందు గీర్వాణవాణి యపూర్వ వైఖరిలో వర్ణింపఁబడి వాంఛింపఁబడినది.

శ్లో॥ ప్రాలేయాచలవ న్మహోన్నతతమా గాంగాంబువ త్పావనా
గంభీ రాంబుధివత్ సురాలయగవీవత్ కామితార్థప్రదా
శౌరే ర్దర్శనవ త్సదార్చనకలాలభ్యా భ్రవ ద్వ్యాపినీ
స్వద్యూవ ద్విబుధాశ్రితా వసతు మే గీర్వాణగీ రాననే.

పూజ్యము లైనయుపమానముల నెన్నుకొని వానియందలి సామాన్యధర్మములు గుర్తించి యుపమేయముతో సొగసుగా మేళవించి వాచింపఁగలనైపుణి శాస్త్రిగారి సొమ్మని యీశ్లోకము నిరూపించుచున్నది. కనుకనే గీర్వాణవాక్కు వీరియెడల సుప్రసన్నయైనది.

కవిమూర్ధన్యుని మఱియొకరసవత్తరకృతి దివానక్తము. అనిదంపూర్వమైనపద్ధతి నవలంబించి యద్భుతకల్పనాచాతుర్యము వెలార్చుచు దివాభాగమును వచనమున-నక్తంభాగమును పద్యములలో చెప్పి రసికావతంసులను మెప్పించినారు. దానిలో—

సీ॥ ప్రైంచిభారతవిశ్వవిద్యాలయము కవి
కంఠీరవాఖ్యాక ఘనబిరుదము,
కవిసార్వభౌమాంకకలితుఁ డాంధ్రాస్థాన
కవి కవిమూర్ధన్యఘనబిరుదము,

కాకినాడపురీంద్రక విమణిగ్రామణుల్
కవిఘంటికాస్వర్ణకంకణమ్ము,
నల గొలవిశాయవిద్యాపీఠము సువర్ణ
పదక విద్వత్కవివర బిరుదము
లొసఁగి న న్గౌరవించుట యుష్మదీయ
పరమకరుణామృతాసారవర్షణముఁ
గాక నాప్రజ్ఞ యిం దేమికలదు జనని!
పనజభవురాణి! యాంధ్రగీర్వాణవాణి!!

ఎంత నిరాడంబరశీలము! ఒండు రెండు పద్యెములల్లి 'వాక్యం రసాత్మకం కావ్య'మను నాలంకారికోక్తి నుదహరించుచు మహాకవుల మని యుద్ఘాటించుచు వ్యవహరించు నధునాతనకవిమ్మన్యుల కీ సీసము విద్యుదాఘాతమే!! ఎంతయో చదివి నిష్ణాతుఁడై యెంతయో వ్రాసి యెన్నియో సన్మానములు వడసి బిరుదముల నెనసి తుద కిదంతయు నీప్రజ్ఞయే నాది కా దనఁగల వాఁ డెంత పరిణతమనస్కుఁడై యుండ వలయును ?!

మఱియొక విశేషము; సర్వజ్ఞభూపాలుని యాస్థానమున శ్రీనాథుఁడు చెప్పిన సీసపద్యము (దీనారటంకాల దీర్థమాడించితి,...) నిది స్ఫురింపఁజేయుచున్నది. అందులో వ్యక్త మగుకాంక్ష దీనియందు లేదు. వాంఛారాహిత్యము వ్యక్తిత్వాధిక్యమును హెచ్చించును కదా!

ఇప్పటికి కవిమూర్ధన్యునివాణిని సాకల్యముగ పరామర్శింపఁ గల్గితి నని భావించుచున్నాను. సఫలీకృతుఁడ నైతినో లేదో నిర్ధరింపఁ గలవారు విజ్ఞులు.

అర్వాదిరెండు లలితవసంతముల సొబగు బెడగు లాస్వాదించి చెదరని గాంభీర్యముతో బెదరని యాత్మవిశ్వాసముతో నన్నయాది కవులు నిర్దేశించినమార్గమున ప్రయాణించుచు నాంధ్రగీర్వాణవాణికి

మణిమకుటముగా భాసించుచున్న కవిమూర్ధన్యుని సందేశము నాఁటి నుండి నేఁటివఱకు నిదియే!—

శా॥ పోరాటంబులు జాఱఁగా నవకవుల్
 పూర్వానుసారుల్ కవుల్
సారాలాపము లూరఁగా విషయముల్
 చర్చించి నిర్ధారిలో
దారాపారమనోహరైకసరణిన్
 ధన్యాత్ములై మెట్టి మీ
రారాధింపుఁడు కావ్యసూనములతో
 నాంధ్రీయ వాగ్దేవతన్.

(కవి, 100 వ పద్యము)

ఆంధ్రీకరణ సమస్యాపూరణములు

1. శ్రీ శిష్లా వేంకటశాస్త్రి, B. A, B. T. S, సికిందరాబాద్.

చ॥ దివమువలెన్ బుధాశ్రితము;
 దివ్యగవింబలె కామదమ్ము; జా
హ్నవివలె పావనమ్ము; సత
 తార్చనలభ్యము శౌరిపోలె; నిం
గివలె విశాల; వార్ధివలె
 నిమ్నము; తుంగతమమ్ము మంచుగొం
డవలె; సమస్యవాణి కరు
 ణన్ నివసించుత నాదుమోమునన్

ఉ॥ బాలక! శైవచాపమును
 భగ్నమొనర్చితి వంట! వైష్ణవా
భీలశరాసన మ్మిది సపీనము
 పూనుము చేతగాని-చో

ప్రాలుము మామకీనపద
పద్మములం గరుణింతు నంచు కా
తాళము సాళగింప వడి
దాకెను భార్గవు డంత రాఘవున్.

2. శ్రీ గున్నేపల్లి అక్షయలింగకవి (విద్వాన్)
జగన్నాథపురము, కాకినాడ.

చ॥ హరిగతి ధ్యానలభ్యము, హిమాద్రివిధాన మహోన్నతమ్ము, ని
ర్జరనిలయమ్ము తుల్ విబుధసంశ్రిత; మబ్ధిబలెం గభీరమున్
సురభివలెన్ వరప్రదము, శుద్ధము గాంగజలమ్ము పోలె, సం
బరమటు వ్యాప్త; మయ్యమరవాణి వసించుత! నాదు మోమునన్.

ఉ॥ వైశము భర్గుచాప మటు భగ్నమొనర్పఁగ దండతాడిత
వ్యాళమునా మహోగ్రగతి నచ్చము వచ్చి కుఠారధారకుం
డాలుదు వేని నిల్వు మని ధైర్యము, శౌర్యము, దోర్బలమ్ము కాం
తాళము సాళగింప వడిఁ దాకెను భార్గవుఁ డంత రాఘవున్.

3. శ్రీ బి. యస్. మూర్తి, (ఖురదారోడ్డు)

సీ॥ శ్రీనాథదర్శన శ్రీపోలె నక్రాంత
బహుళితబోధనప్రాప్త మగుచు,
స్వర్గధేనువుపోలె వాంఛితార్థద మౌచు,
వారిధిపోలె గంభీర మగుచు,
మానితమధురసమధుర మందాకినీ
పుణ్యతోయముపోలె పూత మగుచు,
ప్రాలేయగిరిపోలె పరమోన్నతం బౌచు,
నమలినాభ్రముపోలె వ్యాప్త మగుచు,

తే.గీ. దివ్యవైభవభాసురదివమువోలె
చతురబుధరాజరాజి కాశ్రితము నగుచు
వెలుఁగు గీర్వాణభారతివింత చెలువ
మస్మదీయాస్యకమలమం దలముగాక.

ఉ॥ లీల తురంగలింప నవలీలగ శంకరువిల్లు ద్రుంచి సీ
తాలలితాంగిఁ గొంచుఁ బ్రమదాన నయోధ్యకు నేగుచుండఁగా
వైళమ యడ్డగించుచు నవాచ్యము లాడుచు మత్సరించి కాం
తాళము సాళగింప వడిదాకెను భార్గవుఁ డంత రాఘవున్.

4. ద్విభాషి వెంకటరాయశాస్త్రి, నరసారావుపేట.

చ॥ దివివలె వైబుధాశ్రయ; మతీతపవిత్రము గంగభంగి; స్వ
ర్గవిగతి వాంఛితార్థద; మగాధము నీరధిరీతి; వ్యాప్త మ
భ్రవిధి; మహోన్నతమ్ము హిమవన్నగవైఖరి; శౌరిదర్శనం
బువలె సదార్చనాప్త; మయి బొల్చు సరస్వతి మన్ముఖస్థయా॥

ఉ॥ శూలిని మద్గురూత్తముని జుల్కనసేసి యగౌరవించె భూ
పాలసుతుండు దాశరథి భంగమొనర్చి తదీయచాప మి
ల్లాలికినై; తదీయదురహంకృతి గూల్చెద నంచు మించుకా
తాళము సాళగింప వడి దాకెను భార్గవు డంత రాఘవున్.

5. కాకరపర్తి వెంకటరావు – ఇంజరం.

చ॥ హిమగిరివోలె తుంగము; రమేశుగతి న్నిరతార్చనోపల
భ్యము; విబుధాశ్రయంబు దివమట్లు; పవిత్రము గంగరీతి; వ్యా
ప్తము నభమట్లు; కామగవి వైఖరి సంతతవాంఛితార్థదం
బమితగభీర మబ్ధిగతి; నాసురవాణి మదాస్య మందుతన్.

ఉ॥ కాలగశాగ్రహస్తచిరకాలగతంబును మైథిలేశభూ
పాలకపీఠికోపరివిభాసిత, మాత్మగురుప్రదత్త మా
శూలిధనుస్సు నే విఱిచె; జూడుడు మామకశక్తి నంచు కా
తాళము సాళగింప వడి దాకెను భార్గవు డంతరాఘవున్॥

6. (శ్రీ) శిష్ట్లా బాలకోటీశ్వరరావు - బోడసకుఱ్ఱు.

చ॥ హిమగిరిరీతి నున్నత; ము పేంద్రుని భాతి సదార్చనోపల
భ్యము; విబుధాశ్రితమ్ము దివిభంగి; గభీరము వార్ధిమాడ్కి, వ్యా
ప్తము నభమట్లు; కామదము స్వర్గవికైవడి; గంగవోలె పూ
తము; నగుసంస్కృతమ్ము సతతమ్ము వసించుత నాదు మోమునన్.

ఉ॥ తాళగలాడవే నృపవిదారణదారుణమైన నాదు కా
తాళి మనన్యసాధ్య మగు త్ర్యంబకుజాపము నెత్తినావె కాం
తాళిపడన్ సభాసదులు నమ్రత వీడి-యటంచు రోషపా
తాళము సాళగింప వడి దాకెను భార్గవు డంత రాఘవున్.

7. అల్లమరాజు లక్ష్మీపతి - పెద్దాపురము.

చ॥ వనధివలెన్ గభీరము; నభమ్మటు వ్యాప్తము; గంగవోలె పా
వనమును; వాంఛితార్థదము స్వర్గవిలీల; సదార్చనాప్త మ
బ్జనయనురీతి; నాకమటు నైబుధసంశ్రిత; మున్నతంబు శీ
తనగము భాతి; సంస్కృతము దాను వసించుత నా మొగమ్మునన్.

ఉ॥ ఆలికినై పవిత్రతమ మౌ జనకావనిజాని పూజ్య మౌ
కాలగళోగ్రచాపమును ఖండితముం బొనరించె నంత భూ
పాలకబాలకుం డొకడు వాని వధింతు నటంచు నేగి కాం
తాళము సాళగింప వడి దాకెను భార్గవు డంత రాఘవున్.

8. ద్విభాష్యం వేంకటేశ్వరరావు - ఎలమంచిలి.

సీ॥ జలజవిలోచను సందర్శనంబట్లు
సంతతార్చనకళాసాదితంబు
కామధేనువువోలె కామితార్థప్రదం
బమితోన్నతంబు హిమాద్రివోలె

నాకాశమట్లతివ్యాప్తంబు త్రిదశాల
యంబునైఖరి విబుధాశ్రయంబు
పరమపవిత్రమ్ము భాగీరథీవారి
వలెను గంభీరమ్ము వార్ధివోలె
తే॥గీ॥ నగుచు భాసించుచున్నట్టియజ్జభవుని
రాణి పల్లవపాణి గీర్వాణవాణి
మామకీనాననాంభోజసీమయందు
స్థిరతమంబుగ సతము వసించుగాత.

9. శ్రీ పాలెపు నరసింహము, B. Sc., (వెలమపాలెము, ద్రాక్షారామము)

సీ. సంతతార్చనకళాసాధ్యంబు శంఖచ
క్రిగదాబ్జధరుని దర్శనము పగిది,
అమితోన్నతతమంబు హిమగిరీంద్రముభంగి,
సకలదిగ్వ్యాపితం బభ్రమట్లు,
పరమపవిత్రంబు భవ్యభాగీరథీ
రసవదుదారనీరమ్ము భాతి
కామితాగ్రప్రదం బామరగవివోలె,
కమ్రగంభీరమ్ము కంధికరణి,
తే. అతులితజ్ఞానసంపన్న మై రహించు
విబుధమణిగణాశ్రితము స్వర్విపులమాడ్కి;
రుచిరగీర్వాణవాణి కారుణ్య మూని
మామకీనాననమ్మున మలఁగుగాక.

ఉ. బాలిశుఁడై స్వయంవరసభన్ నృపబాలుఁ డొకండు జాహ్నవీ
లోలుని చాపము న్విఱిచి లోకువ జేసె సహింతునే మహా
కాలుని శిష్యమూర్తిని సఖండపరాక్రమశాలి నంచు శా
తాళము సాళగింప వడి దాకెను భార్గవుఁడంత రాఘవున్.

శ్లోకము–సమస్య

శ్లో॥ దక్ష స్తే జనక స్త్వాం
హైమవతీ సర్వమంగళా పత్నా
శ క్తిధర శ్చ కుమారః
కిము పతిభైక్ష్యం నివారితం నార్యే ?

చ॥ కిలము సుధారసమ్ము నొలి
కించెను కాకవి కోపగింపఁగన్.

"పై శ్లోకము నాంధ్రీకరించి సమస్యను పూరించి ప్లవంగవత్సర చైత్రమాసాంతము దాటకుండ బంప మా యాంధ్రకవివరుల నర్థించుచుంటిమి."

సంపాదకుఁడు.

గ్రామ్యస్య బిరుదాదీనాం వర్ణనే అప్రయుక్తస్య ఏకాక్షరాదా వ్రీడాదాయినో రథేదే అమంగళస్య శత్రువర్ణనే జుగుప్సితస్య విరహోక్తౌ నిహతనిరర్థకయో ర్యమకాదా వనుచితార్థస్య గర్హణే అపుష్టార్థస్య విశేషప్రతీతౌ శ్రుతికటుత్వాదీనా మపి రౌద్రాదావదోషః. త్రివిధానా మ ప్యేతేషాం దోషాణాం మధ్యే కతిపయానా మన్యోన్యాశ్లేషస్య దుర్ఘటత్వా త్తన్నిరూపణ మస్మాకం నాంతరంగ మాలింగతే తథాపి పూర్వసరణి మనుసృత్య తావంత ఏవ సముదాహృతాః.

ఏవం త్రివిధానా మపి దోషాణాం స్వరూప ముదాహృత్య తదపవాద మాహ సర్వ ఇతి. అనుకరణేన కోపి దోష ఇత్యర్థః. వ్యవస్థాంతర మాహ నేతి. ఏవ మపవాదవిధిం నిరూప్య తేషాం పరస్పరవైలక్షిణస్య దుర్వచత్వా త్తన్నిరూపణే సారస్యాభావేపి వృద్ధపరంపరాయా తత్వా దుదాహృతా ఇత్యాహ త్రివిధానా మపీతి.

ఇతి శ్రీమద్భారద్వాజ గోత్రావతంస శ్రీమచ్చావలివంశ

. . . .

సాహిత్యచింతామణినా మ్న్యలంకారశాస్త్రే
దోషప్రకరణం సమాప్తమ్.

గుణప్రకరణమ్

అథ గుణాలంకారసంయుతా విత్యుద్దేశక్రమేణ గుణా నిరూప్యంతే. సమవాయవృత్త్యా రసోత్కర్షాపాదకా గుణాః. ఏతేన సంయోగవృత్త్యా రసోత్కర్షాపాదకే ష్వలంకారేషు నాతివ్యాప్తిః. రసా వక్ష్యమాణరసప్రకరణే నిరూప్యంతే.

ఏవం యథాసంభవం దోషా న్నిరూప్య సంప్ర త్యుద్దేశానుసారేణ గుణ నిరూపణం ప్రతిజానీతే అథేతి. అథ దోషనిరూపణానంతరం కావ్యలక్షణనిరూపణావసరే గుణాలంకారసంయుతా వి త్యుద్దిష్టక్రమేణ గుణా నిరూప్యంతే. గుణసామాన్యలక్షణ మాహ సమవాయవృ త్త్యేతి. సమవాయవృత్త్యా రసోపస్కారకా గుణా ఇత్యర్థః. రసోపస్కారకత్వావిశేషా దలంకారాతివ్యాప్తిం నివారయతి ఏతే నేతి. గుణాలంకారయో రసోపస్కారకత్వస్య సమవాయ సంయోగవృత్తిభ్యాం నైకరూపత్వా దలంకారేషు నాతివ్యాప్తి రిత్యర్థః. రసారసప్రకరణే నిరూప్యంత ఇత్యాహ రసా ఇతి.

గుణాశ్చ

శ్లో॥ బీజః ప్రసాదమాధుర్యా, వ్యుక్తికాంతిసుశబ్దతాః
గాంభీర్యం భావికం రీతి, రితి ప్రోక్తా గుణా నవ॥

ఏవం గుణసామాన్యలక్షణ మాఖ్యాయ గుణా నాహ బీజ ఇతి. నను మాధుర్యౌజఃప్రసాదా స్త్రయ ఏవ గుణా ఇతి. భామహాదయః శ్లేష సౌకుమార్యార్థవ్యక్తిసమతౌదార్యకాంతిసమాధయ స్సప్తపూర్వోక్తా స్త్రయ శ్చ దశేతి వామనాదయః. "శ్లేషః ప్రసాద స్సమతా మాధుర్యం సుకుమారతా అర్థవ్యక్తి రుదాత్తత్వం తథాకాంతి రుదారతా బీజ స్సుశబ్దతాప్రేయ జౌర్జిత్య మథ విస్తరః సమాధి స్సౌక్ష్మ్యగాంభీర్యే సంక్షేపో భావికం తథా సంమితత్వం తథా ప్రౌఢి రుక్తి రీతి స్తథా గతి"రితి చతుర్వింశతిగుణా ఇతి భోజరాజాదయః

అత స్తేషు ఏకోఽపి నవేతి నోదాజహారేతి చే దుచ్యతే భామహోక్తా స్త్రయోఽపి సర్వసంమతా ఏవ. అత్రాయం వివేకః.

అర్థవ్యక్తిః

అర్థప్రతిపాదనే వాక్యస్య నిరాకాంక్షత్వేన పరిపూర్ణా శీఘ్రసుఖావబోధకత్వ మర్థవ్యక్తిః.

ఔదార్యమ్

వికటాక్షరబంధత్వ మౌదార్యమ్.

ఉదాత్తత్వమ్

శ్లాఘ్యవిశేషణయోగ ఉదాత్తతా.

ఔర్జిత్యమ్

గాఢబంధత్వ మౌర్జిత్యమ్.

ఏతేషా మోజస్యంతర్భావః.

ప్రౌఢిః

వైచిత్ర్యవిశేషవత్యుక్తిః ప్రౌఢిః.

ఉక్తిః

విదగ్ధభణితి రుక్తిః.

సంక్షేపః

సంగ్రహేణార్థస్య ఉక్తి స్సంక్షేపః.

సూక్ష్మతా

అనేకార్థశబ్దోక్తి స్సౌక్ష్మ్యమ్.

విస్తరః

ఉక్తార్థసమర్థనోక్తి ర్విస్తరః.

సంమితత్వమ్

యావదర్థపదోక్తి స్సంమితత్వమ్.

ప్రేయః

అతిప్రియవస్తూక్తిః ప్రేయః.

గతిః

ఆరోహావరోహాభ్యా మతిరమ్యోక్తి ర్గతిః

సమతా

అవైషమ్యేన పాదచతుష్టయే వ్యర్థకథనం సమతా. ఏతేషా మష్టానా ముక్తిరూపత్వా ద్వైదగ్ధ్యవదుక్తిగుణేంతర్భావ ఇతి న తేషాం పృథగ్భావః.

సమాధిః

అన్యధర్మ స్యాన్యత్రారోపణం సమాధిః.

అస్య ఆరోపగర్భరూపకాది ష్వంతర్భావ ఇతి న గుణత్వమ్.

శ్లేషః

అనేకపదానా మేకపదత్వప్రతీతివిషయత్వం శ్లేషః.

అయం చ శబ్దశ్లేషేంతర్భావ్యత ఇతి న గుణః.

కాంతిః

బంధోజ్జ్వలతా కాంతిః.

సుశబ్దతా

శబ్దసాధుత్వం సుశబ్దతా.

గాంభీర్యమ్

గూఢార్థత్వం గాంభీర్యమ్.

భావికమ్

భావాద్యా వాగ్వృత్తి స్త ద్భావికమ్.

రీతిః

ప్రక్రమనిర్వహణం రీతిః.

ఏతే పంచాపి పృథగ్గుణాః.

సౌకుమార్యం

సానుస్వారకోమలవర్ణతా సుకుమారతా.

అస్యా మాధుర్యేంతర్భావ ఇత్యతో నిష్కృష్టగుణాన వేతి రమణీయమ్.
తేషాం క్రమేణ లక్షణోదాహరణాని ప్రదర్శ్యంతే॥

ఏతేషు కేషాంచి ద్దోషపరిహారకత్వేన కేషాంచి దుత్కర్ష హేతుత్వేన చ అవస్యం గుణనిరూపణ మితి సిద్ధవత్కృత్యతే చ న వేతి నిష్కృష్యచ తేషాం లక్షణోదాహరణాని క్రమేణ వక్ష్యంత ఇత్యాహ తేషా మితి.

ఓజః

ఓజ స్సమాసభూయ స్త్వమ్.

ఓజోగుణం లక్షయతి ఓజ ఇతి స్పష్టమ్ :- యథా

శ్లో॥ రింఖత్తుంగమదద్విపేంద్రరటితప్రాగ్భారసంవర్గిత
స్ఫాయద్విక్రమ మాణభద్రతురగప్రక్రాంతహైషోద్భటాః
ఖడ్గాఖడ్గిహతాహితావళిశిరోరుంద్రప్రచండక్రమై
శ్చిత్రం వేంకటసూర్యరాయసుభటా మోదం వితేనుః పరమ్॥

ఉదాహరతి రింఖ దితి. రింఖంత శ్చలంత స్తుంగా మహాంతో మదద్విపేంద్రా మత్తగజశ్రేష్ఠా స్తేషాం రటితానాం బృహితానాం ప్రాగ్భారాణా మతిశయానాం సంవర్గితేన సముదాయేన స్ఫాయద్భి ర్విక్రమమాణై ర్భద్రతురగైః ప్రక్రాంతహేషాభి రుద్భటాః వేంకట సూర్యరాయసుభటాః ఖడ్గైః ఖడ్గై శ్చ ప్రవృత్తం యుద్ధం ఖడ్గా ఖడ్గి తత్రహతానా మహితానా మావళీనాం శిరసాం రుంద్రై రురుభిః ప్రచండక్రమై ర్మోదం వితేను శ్చిత్రం. అత్ర సమాసభూయస్త్వ మస్తీ త్యోజోగుణః.

ప్రసాదః

శ్లో॥ వస్త్రం జల మివ స్వచ్ఛమ్, వసంత ఇవ కానసమ్
వ్యాప్నోతి శ్రోతృచిత్తమ్ యత్ ప్రసాదో గుణో మతః॥

ప్రసాదం లక్షయతి వస్త్ర మితి. :-యథా

శ్లో॥ కీర్తిప్రతాపరుచిభి ర్జగతీ విభాతి
శ్రీ సూర్యరాయనృపతే తవ కేలితేయమ్
ఉత్ఫుల్లజాతికుసుమావళిభూషితాంగీ
లిప్తాంగరాగరుచిరా రమణీమణీవ॥

ఉదాహరతి కీర్తీతి. హే సూర్యరాయనృపతే తవకీర్తిప్రతాప రుచిభిః కేలితా భూషితా ఇయం జగతీ ఉత్ఫుల్లజాతికుసుమా వళిభి ర్భూషిత మంగం యస్యా స్సా. ఏతేన కీర్తిసాదృశ్యానుగుణ్యం వ్యజ్యతే లిప్తాంగరాగేణ రుచిరా చ. ఏతేన ప్రతాపసాదృశ్యాను గుణ్యం చ ద్యోత్యతే రమణీమణీవ విభాతి.

మాధుర్యమ్

శ్లో॥ యాపృథక్పదతా వాక్యే, మాధుర్యం పరికీర్త్యతే॥

మాధుర్యం లక్షయతి యేతి.పృథక్పదత్వ ప్రయుక్తాహ్లాదకత్వంమాధుర్య మిత్యర్థః. యథా

శ్లో॥ జానాసి కిం ఖలు లతాంగి కి మద్య వేద్యమ్
శ్రీ సూర్యరాయనృపతిః క్వను వర్తతేఽత్ర
కిం కిం కరోతి స లిఖన్ ప్రతిమాం ప్రియాయాః
కాన్యాభ్రమం రమణి మా కురు సా త్వ మేవ॥

ఉదాహరతి జానాసీతి. ఇదం సఖీనాయికయో ర్నిష్కుట స్థితయోరుక్తి ప్రత్యుక్తిరూపం వచనం హే లతాంగి జానాసి కిం ఖల్వితి వాక్యాలంకారే అద్య ఈదృశసమయే వేద్యం కి మస్తి. అత్ర నిష్కుటే శ్రీసూర్యరాయనృపతిః క్వను వర్తతే. స వేంకట మహీ పతి సూర్యరాయసార్వభౌమః ప్రియాయాః ప్రతిమాం ప్రతికృతిం విలిఖన్ కిం కిం కరోతి ఇతి నాయికావచనం. హే సఖి కాన్యా త్వత్తోఽన్యా ప్రియా కాస్తి? న కాప్యస్తీత్యర్థః. హే రమణి! భ్రమం సందేహం మా కురు. కుత ఇత్యత ఆహ సాప్రియాత్వ మేవ ఇతి

సఖీవచనం. అత్ర పారసమయేఽపి బాహుళ్యా త్పృథక్త్వప్రతీతే ర్మాధుర్యమ్.

ఉక్తిః

శ్లో॥ విదగ్ధః ఫణితి ర్యా స్యా, దుక్తిం తాం కవయో జగుః॥

ఉక్తిం తాం లక్షయతి విదగ్ధేతి :- యథా

శ్లో॥ రాజ్ఞః పద్మానురాగ స్తే, దృశ్యతే సతతం బుధైః
త్వ మర్యమాపి కుర్వాథే, చిత్రం కువలయప్రభామ్॥

ఉదాహరతి రాజ్ఞ ఇతి. హే వేంకటమహీపతిసూర్యరాయ మహారాజ రాజ్ఞ స్సార్వభౌమస్య చంద్రస్య చ తే తవ పద్మానురాగః రాజ్యలక్ష్మ్యా మనురాగః పద్మే ష్వనురాగ శ్చ సతతం నిత్యం బుధై ర్దృశ్యతే, కించ త్వ మర్యమాపి ఇయర్తి గచ్ఛతీతి వ్యుత్పత్త్యా సర్వవ్యాపకోఽపి త్వర్గః. యద్వా సాధ్యవసానలక్షణయా సూర్యోఽపి వా యద్వా సాక్షా త్సూర్యవంశసంభవోఽపి వా కువలయపరిభాం భూవలయశోభాం కుముదకాంతిం చ కుర్వాథే చిత్రం. విరుద్ధయో రప్యనురాగదర్శనప్రకాశన మేవ చిత్ర మితి భావః. అత్ర రాజ్ఞ శ్చంద్రస్యాపి పద్మానురాగః. అర్యమ్ణోఽపి కువలయ ప్రకాశన మితి విదగ్ధఫణితే రుక్తిః.

కాంతిః

శ్లో॥ అత్యుజ్జ్వలత్వం బంధస్య, కావ్యే కాంతి రితీష్యతే॥

కాంతిం లక్షయతి అత్యుజ్జ్వలత్వ మితి. యథా

శ్లో॥ శాణోద్భాసితహీరహారవిబుధా హారాంబరప్రాదినీ
తారాహారమహీధరామరకరిస్వర్వారిశోభాకరా
కీర్తి స్తే శరదభ్రచంద్రకరసంస్ఫూర్తి ర్హతార్తిః పరమ్
శ్రీమద్వేంకటసూర్యరాయనృపతే చక్రే దిశ స్స్వాదృశః.

ఉదాహరతి శాణేతి. హే శ్రీమద్వేంకట సూర్యరాయనృపతే శాణేన వజ్రనికషేణ "శాణస్తు నికషః కష ఇత్యమరః. ఉద్భాసితః

ప్రకాశితః హీరో వజ్రం హారా ముక్తాహారాః విబుధహారా స్సుధా అంబరప్రాదినీ వియద్గంగాప్రాదినీ కులిశే నద్యాంతటె విప్రౌఢమోపి తీతి నిఘంటుసారే. తారానక్షత్రాణి హరో హారసంబంధీ మహీధరః పర్వతః కైలాస ఇతి యావత్. అసురకరీ సురగజః ఏతేషాం న్యక్కారిణ్యా స్తిరస్కారిణ్యా శ్శోభాయాః కాంత్యా ఆకరా శరదభ్రచంద్రకరాణాం సంస్ఫూర్తి ర్యస్యా స్సేతి వ్యధికరణ బహువ్రీహిః. యద్వా సంస్ఫూర్తి రివ సంస్ఫూర్తి ర్యస్యా సా ఉపమానపూర్వపదే త్యాదినా బహువ్రీహి ర్వాచ్యో వోత్తరపదలోప శ్చేతి బహువ్రీహిర్వా అత ఏవ హతార్తి రపమాతతిమిరా ఆర్తిః పీడాతిమిర యో ధనుష్కోట్యాం చ కథ్యతే" ఇతి భట్టచంద్రః. దిశః పర మత్యంతం సాదృశ ఆత్మ సమా శ్చక్రే. అత్ర అత్యుజ్జ్వలత్వ మస్తీతి కాంతిః.

సుశబ్దతా

శ్లో॥ సుపాంతిజాం చ వ్యుత్పత్తి, స్సౌశబ్ద్యం పరికీర్త్యతే ।

సౌశబ్ద్యం లక్షయితి సుపామితి.ఇదముదాహృతే ష్వేవ ద్రష్టవ్యం.

గాంభీర్యమ్

శ్లో॥ ధ్వనిమత్తా తు గాంభీర్యమ్, గుణవిద్భి ర్నిగద్యతే.

గాంభీర్యం లక్షయతి ధ్వనిమ త్తేతిధ్వనిమత్త్వం గాంభీర్యమ్యథా

శ్లో॥ మిత్రానందకర శ్శ్రీమ త్సార్వభౌమ మహీపతిః

జ్యారవై రేవ చాపస్య, దిగంతా న్నయతి ద్విషః.

అమిత్రానందకరస్య రిపుభంజనద్వారా మిత్రమండల భేదనమయుక్త మితి దిగంతా న్నయతీతి ధ్వని మత్త్రియా గాంభీర్యమ్ ఉదాహరతి మిత్రేతి.మిత్రం సుహృత్ సూర్యశ్చ "మిత్రంసుహృదిమిత్రోర్క ఇతి విశ్వః. ధ్వనిం యోజయతి అత్రేతి.

భావికమ్

శ్లో॥ భావతో వాక్యవృత్తి ర్యా, భావికం త దుదాహృతమ్ ॥

భావికం లక్షయతి, హర్షభావవశా త్ప్రవృత్త వాగ్భావిక మిత్యుచ్యతే యథా

శ్లో॥ శ్రీసూర్యరాయేంద్ర యశశ్శ్రియం చ
వహస్వ నిత్యం జనరంజనాయ
దేవి ప్రసాదం మయి దర్శయ త్వ
మస్యైవ భూపస్య గుణాన్ ప్రవక్తుమ్.

ఉదాహరతి శ్రీ సూర్యరాయేంద్రేతి. హే దేవి జనరంజనాయ శ్రీ సూర్యరాయేంద్రస్య యశశ్శ్రియం వహస్వ. హే దేవి త్వం మయి ప్రసాదం దర్శయ. కిమర్థ మిత్యత ఆహ అస్యభూపస్యైవ గుణాన్ ప్రవక్తుం వర్ణితుం అత్ర దేవి త్వం ప్రసాదం దర్శయేతి వాక్యాత్తే ర్భావికమ్.

రీతిః

శ్లో॥ యథోపక్రమనిర్వాహో. రీతి రి త్యభిధీయతే

రీతిం లక్షయతి యథేతి ప్రక్రాంతశబ్దవర్ణాదే ర్నిర్వాహో రీతిఃయథా

శ్లో॥ త్రిదశేంద్రసమైశ్వర్యా, శ్శక్తిత్రితయనైష్ఠికః
త్రి ష్వర్ధేషు మహా న్భాతి, సూర్యరాయమహీపతిః.

అత్ర పాదత్రయేపి త్రిశబ్దోపాదానా ద్యథోపక్రమనిర్వాహేణే యం రీతిః

ఉదాహరతి త్రిదశేతి. త్రిదశేంద్ర ఇంద్రః. ప్రభుమంత్రోత్సాహశక్తయ స్త్రిస్రః ధర్మార్థకామాస్త్రయోర్థాః యోజయతి అత్రేతి.

శ్లో॥ ఏవం నవగుణాః ప్రోక్తాః, పరే నమనసః ప్రియాః
తత స్తల్లోలుపా ధీరాః పశ్యం త్వన్యసుధీకృతీః.

ఏవం గుణనవక ముదాహృత్య పరా నుదాహరణే ప్రియత్వం వదన్ తద్దర్శనలాలసా స్త్వన్యత్ర పశ్యం త్విత్యాహ ఏవ మితి పరే భోజరాజాదిభి రుక్తాః.

ఇతి శ్రీ మద్భారద్వాజగోత్రావతంస

....

సాహిత్య చింతామణి నామ్న్యలంకారశాస్త్రే)
గుణప్రకరణమ్
సమాప్తమ్.

శబ్దాలంకార ప్రకరణమ్

ఏవం కావ్యముఖ్యార్థభూతస్య రసస్య సమవాయవృత్త్యోపస్కారకాన్ గుణా న్నిరూప్య సంప్రతిసంయోగవృత్త్యా తదుపస్కారకా నలంకారాన్నిరూపయతి గుణాలంకారసంయుతావితి కావ్యసామాన్యలక్షణే గుణాలంకారేతి విశేషణోపాత్తానాం గుణాలంకారాణాం మధ్యేప్రథమోపాత్తతయా గుణానిరూపితాః.సంప్ర త్యవశిష్టానామలంకారాణాం నిరూపణమంతేవాస్యవధానాయప్రతిజానీతే ఏవమితి కావ్యస్య ముఖ్యార్థభూతస్య ముఖ్యవస్తుభూతస్య రసస్య ఉపస్కారకాన్ శోభావహాన్ ఏవంచసంయోగవృత్త్యా రసోపస్కారకత్వ మలంకారత్వ మిత్యలంకార సామాన్యలక్షణం సిద్ధం వైద్యనాథ దీక్షితస్తు అలంకారత్వం నామరసాది భిన్నవ్యంగ్య భిన్నత్వేసతి శబ్దార్థాన్యతరనిష్ఠాయా విషయితా సంబంధావచ్ఛిన్నాచమత్కృతి జనకతా వచ్ఛేదకతా తదవచ్ఛేదకత్వ మనుప్రాసాదివిశిష్టశబ్దజ్ఞానా దుపమాది విశిష్టార్థ జ్ఞానాచ్చ చమత్కారోదయాత్తేషు లక్షణసమన్వయః. శబ్దార్థయోర్జ్ఞాననిష్టచమత్కృతి జనకతాయాంవిషయితయావచ్ఛేదకత్వేనతద్విశేషణీభూతానుప్రాసోపమాదేస్తన్నిష్టావచ్ఛేదకత్వాత్ రసవదాద్యలంకారసంగ్రహాయ వ్యంగ్యోపమాది వారణాయచ భేదద్వయగర్భసత్యంతోపాదానమితి

అలంకారవిభాగః.

అలంకారా ద్వివిధాః శబ్దగతా అర్థగతా ఇత్యేకేతదుభయగతత్వేన త్రివిధా ఇత్యన్యే.

ఏవమలంకారత్వం లక్షయిత్వా తేషా మవాంతరభేదేన బహువిధత్వేపి ప్రథమం ద్వైవిధ్యమాహఅలంకారా ఇతి.అలంక్రియంతే ఏభిరిత్యలంకారాః.అకర్తరిచకారకే సంజ్ఞాయామితి కరణార్థేఘఞ్ప్రత్యయఃమతాంతరేణ త్రైవిధ్యమాహ తదుభయగతత్వేనేతి.శబ్దగతాఅర్థగతా ఉభయగతా ఇత్యలంకారాస్త్రివిధా ఇత్యర్థః.తత్రశబ్దాలంకారావృత్త్యనుప్రాసాదయః అర్థాలంకారా ఉపమాదయః ఉభయాలంకారా లాటానుప్రాసాదయ ఇతిబోధ్యమ్.

తత్ర తావదర్థ ప్రతీతేశ్శబ్ద ప్రతీతిపూర్వకత్వాత్ప్రథమం శబ్దాలం కారాన్ విలక్షయిషు ర్నైరంతర్యేణ వ్యంజనద్వయావృత్తిమూలం ఛేకానుప్రాసం లక్షయతి.

ఏవ మలంకారాన్ విభజ్య శబ్దాలంకారాణాం నిరూపణే బీజం వదన్ తత్రతావాదౌ ఛేకానుప్రాస నిరూపణేయుక్తిం దర్శయతి తత్రతా వదితి. అర్థప్రతీతేశ్శబ్దప్రతీతి పూర్వకత్వాత్ అర్థజ్ఞానస్య శబ్దజ్ఞాన పూర్వ కత్వాదిత్యర్థః. నైరంతర్యేణ నిరంతరావృత్త్యాశబ్దార్థోభయగతత్వేన త్రివిధం పౌనరుక్త్యం తత్రప్రథమే కేవలస్వరపౌనరుక్త్యస్య అచారుత్వా ద్వ్యంజన మాత్రపౌనరుక్త్యం స్వరవ్యంజనసముదాయపౌనరుక్త్యంచ చారుతాహేతు స్తత్రాద్య మపి సంఖ్యానియమే ఛేకానుప్రాస స్తద్వ్యపరి త్యేవృత్త్యనుప్రాస ఇత్యలంకారసర్వస్వకారః.

ఛేకానుప్రాసః

శ్లో. నైరంతర్యేణ యత్ర స్యాద్ద్వయో ర్వ్యంజనయు గ్మయోః
ఆవృత్తి శ్శ్రూయతే తత్ర చ్ఛేకానుప్రాస ఉచ్యతే.

యత్ర అవ్యవహితయో ర్వ్యంజనయు గ్మయో ర్ద్వయోరావృత్తి స్తత్ర ఛేకానుప్రాసః.

ఛేకానుప్రాసంలక్షయతినైరంతర్యేణేతి.ద్వయోరత్ర వీప్సాద్రష్ట వ్యా తేన యత్రవ్యంజన యు గ్మయో ర్నైరంతర్యేణా వృత్తిరవ్యవహిత పౌనరుక్త్యం తత్ర రసాద్యనుగతః ప్రకృష్టోన్యాసోనుప్రాసః.తథాచోక్తం ప్రకృష్టోవర్ణవిన్యాసోరసాద్యనుగతోహియఃసోనుప్రాసస్సచచ్ఛేకవృత్త్యు పాధిగతోద్విధేతిఛేకాగృహచరాః పక్షిమృగాదయ ఇత్యేకే విదగ్ధా ఇతిసర్వస్వకారాదయః తదుపలాలితోనుప్రాస చ్ఛేకానుప్రాస ఇత్యన్వ ర్థోయ మలంకారః.

యథా

శ్లో. విభవభవనజయభవతి శ్రీకరకరసూర్యరాయవిభో
నిర్వృతివిజితా మర్త్యామర్త్యావజ్యంతి ముదిముదితాః.

ఉదాహరతి విభవేతి. విభవానాం సంపదాం భవనం నివాసభూతః యద్వావిభవైస్సహభవతీతి విభవభవనః అగర్భశ్రీమాన్. యద్వా విభవ యుక్తాని భవనాని మందిరాణి యస్యసః. యద్వావేరత్రిచక్షుషః భవతీతి విభవశ్చంద్రః. విశ్చక్షుషివ్యోమ్నివాత ఇతిరత్నమాలాయాం. తద్వద్భవనం వదనం యస్యసః భవనంనిలయే భావే జననే వదనేపిచేతి క్షీరస్వామీ. ఏతస్యసంబుద్ధిః శ్రీకరాసంపత్కరాకరాహస్తాయస్యసః యద్వా శ్రీకరః కరోబలిస్సామంతానీత పారితోషికం యస్యసః తస్య సంబుద్ధిః నిర్వృత్యాభోగేన విజితాం అమర్త్యాస్సురాయేషాంతే తథోక్తాః మర్త్యా మానవాః ముది ఆనందే ముదితాస్సంతః హే సూర్యరాయవిభో! భవతిత్వయిరజ్యంతి అనురక్తాభవంతీత్యర్థః. అత్ర పాదచతుష్టయేపి వ్యంజనయుగ్మయోర్ద్వయోర్ద్వయోరవ్యవధానేనా వృత్తేశ్ఛేకానుప్రాస ఇతిద్రష్టవ్యం.

యథా వా

శ్లో॥ కందర్పదర్పవిజయీ బిభర్తి శ్రీకరే కరే
కువత్కువలయమ్ సూర్య సూర్యరాయమహీపతిః.

ఉదాహరణాంతర మాహ కందర్పేతి. కందర్పస్సమదస్య దర్పం గర్వం విజయతీతి తథోక్తః. మదనాదపి లోకోత్తర సౌందర్యశాలీత్యర్థః. సూరైస్సశరయోరభేదేనశూరైస్సహితస్సూర్యః. సచాసౌసూర్యరాయ మహీపతిః. కువత్సువర్ణపుష్టం కుశ్రీస్సభువికుత్సాయాం కనకేవారణేం హసీతి ప్రతాపః. కువలయం భూమండలం శ్రీకరే కరే బిభర్తి అత్రాపి వ్యంజన యుగ్మానాం నిరంతరావృత్తేః ఛేకానుప్రాసః.

వృత్త్యనుప్రాసః

శ్లో॥ ఏక ద్విత్ర్యాది వర్ణానా, మావృత్తి ర్జాయతే యథా
సంఖ్యానియమ ముల్లంఘ్య, వృత్త్యనుప్రాస ఇష్యతే.

అత్రఏకస్యసకృదావృత్తౌవైచిత్ర్యాభావాత్సామర్థ్యాదసకృదావృత్తి ర్లభ్యతే. ద్వయోస్తు సకృదేవ అన్యథాఛేకానుప్రాసత్వప్రసంగాత్

వ్యవధానే త్వసకృదావృత్తి రపి న విరుధ్యతే త్ర్యాదీనాం తు సకృద సకృద్వా వ్యవధానే నవావృత్తి. ద్రష్టవ్యా కైశిక్యాద్యన్యతమోప లక్షితో నుప్రాసో వృత్త్యనుప్రాస ఇత్యన్వర్థసంజ్ఞా. అత్ర పూర్వత్ర చస్వర సాదృశ్య మానుషంగికం.

సంఖ్యానియమే చ్ఛేకానుప్రాస ముక్త్వా తద్వ్యైపరీత్యేన వృత్త్యను ప్రాసం లక్షయతి ఏకేతిలక్షణం వ్యాకరోతి అత్రేతి. ఆదిశబ్దేన చతురాది సంగ్రహః ననువిభవ భవనేత్యత్ర చ్ఛేకానుప్రాసే యుధిష్ఠిరం ద్వైతవనే వనేచర ఇత్యాదా వేకదా సాదృశ్యలక్షణే వృత్త్యనుప్రాసే చస్వరపౌనరుక్త్య సంభవా త్కథం తత్ర వ్యంజనమాత్రపౌనరుక్త్య మితిచే దుభయత్రాపి ఆనుషంగికం స్వరపౌనరుక్త్య మిత్యవగంతవ్యమ్. యథా

శ్లో॥ శ్రీమద్వేంకటసూర్యరాయవసుధాచక్రక్షిదధ్యక్షకో
రింఖత్ప్రేంఖదశంఖపుంఖవిశిఖన్యాంభోరుబాణాసనః
శస్త్రాశ్శస్త్రివిఖండితాహితశిరఃకాండః ప్రచండో రణే
త్వంగత్తుంగతురంగమై ర్విజయతే నిర్భంగరంగక్రమైః.

ఉదాహరతి శ్రీమదితి. రింఖంత శ్చిత్రంగచ్ఛంతః ప్రేంఖం తశ్చలం తశ్చాశంఖాస్సంఖ్యారహితా అమితా ఇత్యర్థః. పుంఖవిశిఖాః పుంఖిత ప్రైణాబాహ్న్యాంభోద్భుతఉదర్గ్మహాన్ బాణాసన శ్చాపోయస్యసతథోక్తః శస్త్రీణిశస్త్రాయుద్ధే విఖండితః అహితశిరః కాండో యేన స తథోక్తః అతఏవ రణేప్రచండః శ్రీమద్వేంకట సూర్యరాయ వసుధాచక్రక్షిదధ్యక్షకః వేంకటమహీపతి సూర్యరాయరాజాధిరాజః నిర్భంగా నిరుపద్ర వారంగక్రమా యేషాంతై రితి తురంగమవిశేషణం విజయతే. అత్రి త్రత్రక్షకారాదే శ్శేకైకస్య అసకృదావృత్తే ర్వృత్త్యనుప్రాసః. ఏవం ద్విత్ర్యాదీనా మప్యావృత్తి రున్నేయా.

లాటానుప్రాసః

శ్లో॥ తాత్పర్య మేవ భిన్నం స్యా న్నతు శబ్దార్థయో ర్భిదా
తయో ర్యా పునరుక్తి స్సైష, ల్లాటానుప్రాస ఉచ్యతే॥

వ్యంజనపౌనరుక్త్యమూల మలంకారద్వయం నిరూప్య తదుభయపౌనరుక్త్యమూలం లాటానుప్రాసం లక్షయతి తాత్పర్యమితి. యత్ర శబ్దార్థయోః పౌనరుక్త్యం ప్రరూఢదోషః తద్వ్యవచ్ఛేదార్థం తాత్పర్య మేవ భిన్న మితి. ఏతేన యమకవ్యావర్తకశబ్దార్థయో స్స్వరూపభేదాభావః ఫలితః లాటజనోపలాలితః ప్రాసో లాటానుప్రాసః. న తు లాటదేశజన్యః కశ్చిదుపకారః కావ్యస్యేతిగోపాలః.

యథా

శ్లో॥ భవతికలారసికమణౌ, దాతరి వర సూర్యరాయవిభో
అధునాకవయః కవయో, భాసంతే బత భువన మభితః॥

ఉదాహరతి భవతీతి. హేవర సూర్యరాయవిభో భవతి త్వయి కలారసికమణౌ విద్యారసికాగ్రగణ్యే దాతరి చ సతి అధునాభువన మభితః సర్వస్మి న్నస్మిన్ లోకే అభితః పరిత ఇత్యాదినాద్వితీయా కవయః కవయోభాసంతే. బతేత్యాశ్చర్యే అత్రద్వితీయకవిశబ్దస్యముత్కృష్ట రూప స్తాత్పర్యభేదః శబ్దార్థపౌనరుక్త్యా ల్లాటానుప్రాసత్వం. అయంచ పదాశ్రయః ప్రాతిపదికాశ్రయశ్చేతి ద్వేధా లాటానుప్రాసఇతి సర్వస్వకారః ఉద్భటేనా ప్యుక్తం, స్వరూపార్థ విశేషేపి పునరుక్తిః ఫలాంతరాత్ శబ్దానాం ప్రకృతీనాం లాలాటానుప్రాసఇష్యత ఇతిఅత్ర శబ్దానాం సవిభక్తీనాం ప్రకృతీనాం లుప్తవిభక్తీనాం ప్రాతిపదికానామిత్యర్థః. ఏతద్విస్తరస్తు కావ్యప్రకాశాదౌ ద్రష్టవ్యః. నను సూర్యరాయేంద్ర తేకీర్తి స్త్వత్కీర్తి రివ శోభత ఇత్యత్ర ఏకస్యైవ ఉపమానోపమేయత్వలక్షణే నన్వయేపి శబ్దార్థ పౌనరుక్త్య సంభవా ల్లాటానుప్రాసత్వమేవ కిం నేష్యత ఇతిచేత్సత్యం. యద్యప్యనన్వయేర్థపౌనరుక్త్య

మాత్రం లక్షణం తథాపి నిర్దేశప్రతినిర్దేశయో రైకరూప్యాభావే పర్యాయప్రక్రమ దోషప్రసంగా దానుషంగికం శబ్దపౌనరుక్త్యం. అత్ర తూభయపౌనరుక్త మప్యావశ్యక మేవేతి విషయభేదా న్నకోపి విరోధః. తదుక్తం అనన్వయే చశబ్దైక్య మౌచిత్యా దానుషంగికం అస్మింస్తు లాటానుప్రాసే సాక్షా దేవ ప్రయోజక మితి.

పునరుక్తవదాభాసః

శ్లో॥ పునరుక్తవదాభాతి, యత్రార్థో న తు తత్వతః
పునరుక్తవదాభాస, స్సనామాఖ్యాతగో ద్విధా ॥

శబ్దపౌనరుక్త్యాశ్రితానలంకారా నుక్త్వార్థపౌనరుక్త్యాశ్రిత మలంకారం లక్షయతి పునరుక్తవ దితి. యత్రాలంకారేర్థః పునరుక్తవత్పునరుక్తేన తుల్యమాభాతితత్వతస్తు నతథాపర్యవస్యతిసపునరుక్త వదాభాసోలంకారః అత్రార్థ పౌనరుక్త్యస్య ప్రరూఢదోషత్వా త్తన్నివృత్తయే నతుతత్వత ఇత్యుక్తమ్.తంవిభజతేస ఇతినామగత ఆఖ్యాతగత శ్చేతి ద్వివిధఇత్యర్థః

నామగతో యథా

శ్లో॥ రాజరాజోపి ధనద, స్సూర్యరాయమహీపతిః
విరాజతే మహాసేనశక్తిమా నపి భూతలే.

నామగత ముదాహరతి రాజరాజ ఇతి. సూర్యరాయమహీపతిః రాజరాజః రాజాధిరాజః ధనదః ధనప్రదాతా మహాసేనః అధిక సైన్యః శక్తిమాన్ ప్రభుమంత్రోత్సాహ శక్తిత్రయవిశిష్టః అత్రరాజ రాజాదిశతానాం కుబేరాదిపర్యాయప్రయోగేణ ప్రముఖేభాసమానస్యపౌనరుక్త్యస్య ఉక్తప్రకారే ణాన్వయవేళా య మన్యథాపర్యవసితేః పునరుక్తివదాభాసః. రాజరాజేత్యాదిపదానాం నామత్వా త్తద్గత శ్చేతి బోధ్యమ్.

ఆఖ్యాతగతో యథా

శ్లో॥ శ్రీమత్సూర్యమహారాయ, సార్వభౌమ గుణోదధే
త్వత్తేజసా మందతేజ్యా,ద్యుమణి ర్దివి మందతే॥

ఉదాహరతి శ్రీమది.తిత్వత్తేజసా త్వత్ప్రతాపేన త్వత్ప్రకాశేన చ ద్యుమణి స్సూర్య శ్చంద్రశ్చ మందతేజా మందప్రకాశః దివి మందతే సంచరతి మదిగతా విత్యాత్మనేపదం. అత్ర మందతే మందతే ఇత్యాఖ్యాతస్య పునరుక్తీవ దా భాసత్వా దాఖ్యాత గతః.

అత్ర కేచి త్పున రేవమాహుః. భాతి సదానత్యాగస్థిరతాయా మిత్యత్ర సత్పురుషప్రమాణామేన ప్రకాశతే స్థైర్యే పర్వతభూత ఇతర స్యార్థస్య దానత్యాగశబ్దపరివృత్తౌ అసంభవా చ్ఛతాలంకారోఽప్యయం తనువపురిత్యత్ర కృశాంగ ఇత్యస్మిన్నర్థే తనుశబ్దపరివృత్తౌ నాలంకారత్వ త్యహాని రిత్యార్థాశ్రయత్వం అత ఉభయాలంకారోఽయ మితి తదుక్తం కావ్యప్రకాశే పునరుక్తవ దాభాసో విభిన్నాకారశబ్దభాక్ ఏకార్థతేవ శబ్దస్య తథా శబ్దార్థయో రయ మితి.

యమకమ్

శ్లో॥ యమకం పౌనరుక్త్యే తు, స్వరవ్యంజనయుగ్మయోః
అర్థభేదేన త దిదమ్, బహుధా ద్యంతమధ్యగమ్.

స్వరవ్యంజనపౌనరుక్త్యాశ్రయ మలంకారం యమకం లక్షయతి యమక మితి. స్వరసహితవ్యంజనయుగ్మయో రితి మధ్యమపదలోపీ సమాసః. తస్య కియంతో భేదా ఇత్యత ఆహ తదితి. తద్యమకం ఆదిమధ్యాంత్యపాదగతత్వేన బహువిధం భవతీ త్యర్థః. ఏతచ్ఛ్లోకార్థ పాదయమకానా మప్యుపలక్షణం సర్వే ప్యేతే భేదా శ్చిరంతనై రేవ బహుధా ప్రపంచితాః, నేహ విస్తరభయా దితి.

యథా

శ్లో॥ సూర్యరాయమహీనాథ, ధనంజయ ధురంధర
కవిభ్యో దిశతా న్నిత్యమ్, ధనంజయ ధురంధర॥

సంపాదకీయము

ప్రౌఢగతి నాంధ్రానువాద సమస్యాపూరణముల గావించి పంచిన కవివరుల కెంతయు కృతజ్ఞత నివేదించుచుంటిని. శార్దూలవిక్రీడిత మంతటి పెద్దశ్లోకము బహునియమబద్ధ మగునాంధ్రపద్యానువాదమున కై యిడుట కవివరులకు గాసంత్రమ గల్పించు గావున నాంధ్రానువాదార్హ మించుక చిన్న శ్లోకములిచ్చుట తగునేమోయని కొందఱు నామిత్ర సత్తములు సూచించుటచే నీపరి నొక చిన్న యార్యావృత్తమే యొసంగబడినది.

గద్యపద్యముల మా పరిషత్పత్త్రికకు బంపు రచయితలు మాపరిషన్నిబంధనముల నాకళించుకొని వ్యావహారిక భాషాదూరమును, గ్రాంధికరసవత్తమభాషాబృంహిష్ఠంబును నగునట్లు వ్యాసరచనల గావించి, పనుప బునఃప్రార్థితులు, విసంధుల, మిశ్రమసమాసముల విదేశీయభాషాపదమేళనముల బర్యుదాసింప బ్రార్థితులు.

పురాతనాధునాతన గ్రంథవిమర్శలకు మీ పత్త్రికలో దావు గలదా? యని కొందఱు లేఖల బనిచినారు.

శాస్త్రసమ్మతముగ, సయుక్తికముగ, కవి జాతిమతదూషణ మణుమాత్రమైనను లేకుండ గావింపబడిన గ్రంథవిమర్శనవ్యాసముల స్వీకరించి మాపత్త్రిక ప్రచురింపగల దని వారికి సమాధానించుచుంటిని.

ప్లవంగనామకనూతనసంవత్సరమున చైత్ర మాసాంతము దాటకుండ వ్యాసముల వ్రాసి పంప రచయితలు సంప్రార్థితులు.

నియమబద్ధము, పురాతనకవితానుసరణము, నాంధ్రదేశీయ గౌరవోద్ధరణకారణము నగు మా యాంధ్రసాహిత్యపరిషత్పత్త్రికాభివృద్ధికి పండితకవిమండనమండలి సాయమొనరింప గోరుచుంటిమి. ఆంధ్రపండితకవుల సత్కవితారాధనకలనవలన బ్రాహ్మీదేవత యానందించి యాంధ్రదేశము నభివృద్ధి నందించుగాక.

సంపాదకుడు : కాకరపర్తి కృష్ణశాస్త్రి
(కవికంఠీరవ, కవిమూర్ధన్య, ప్రౌఢకవిచంద్ర,
విద్వత్కవివర, బ్రాహ్మీభూషణాదిబిరుదాంకితుఁడు)

బాలరామాయణము	0-25
మాధ్యమిక కారికలు-సంస్కృతము-నాగరిలిపి	2-50
యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనము	1-00
రఘునాథ రామాయణము (ప్రథమ భాగము)	1-00
రాధికాసాంత్వనము- సముఖము. వేంకటకృష్ణప్పనాయకుఁడు	1-50
రాఘవయాదవీయము	1-00
రెడ్లనాఁటి రెండు శాసనములు	0-50
లక్షణసారసంగ్రహము	2-00
విప్రనారాయణచరిత్రము- చదలవాడ మల్లన్న	1-25
శతకసముచ్చయము (ద్వితీయ భాగము)	1-25
శాసనపద్యమంజరి (మొదటి భాగము)	1-75
,, (ద్వితీయ భాగము)	0-75
శివరాత్రి మహాత్యము- శ్రీనాథకవి	2-50
షోడశకుమార చరిత్రము- వెన్నెలకంటి అన్నమయ్య	1-25
సర్వేశ్వరశతకము- యథావాక్కుల అన్నమయ్య	0-25
స్వప్నవాసవదత్త- భాసకృతి కనువాదము	2-00
సింహాసనద్వాత్రింశిక- కొఱవి గోపరాజు	1-50
,, (ద్వితీయ భాగము)	1-50
సీతారామ చరిత్రము	1-00
హాస్యరంగములు	0-50
42 - వార్షికమహాసభ - వ్యాసములు - 250 పుటలు	1-50
పరిషత్పత్రిక చందా	3-00
సూర్యరాయాంధ్ర నిఘంటువు 3,4,5,6,7	75-00
లక్షణసారసంగ్రహము	2-00
సీతారామ చరిత్రము	1-00
బాలరామాయణము	0-25